SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

వైద్యులకు గొప్ప అవకాశం
కొత్త కూర్పులు సిద్ధముగా నున్నవి
1. ఆయుర్వేదిక్ అండ్ అల్లోపతిక్ ఇంజక్షన్ గ్రేడ్ రు 6-00
2. టానిక్స్ టూనిక్స్ అండ్ అయింట్‌మెంట్ గ్రేడ్ 5-25
3. మిక్స్చర్స్ గ్రేడ్ 2-25
పై 3 పుస్తకములకు డబ్బు పంపినచో పోస్టు ఖర్చులు ఉచిత.
కొండ శంకరయ్య, పుస్తకముల వ్యాపారము,
సికింద్రాబాద్, హైదరాబాద్ & వరంగల్

ఆంధ్రపత్రిక

కె. వోర్ గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

302243

Regd No H 506. FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51. సంచిక 300

విజయవాడ, శుక్రవారం 5-2-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

జూన్ లోగా నూలుమిల్లులు స్థాపించకపోతే లైసెన్సులు రద్దు

నిర్మల్ నూలుమిల్లును ప్రారంభిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

ఆదిలాబాద్ జిల్లాలో మరొక సహకార నూలుమిలు

నెలకొల్పనున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి) నిర్మల్, ఫిబ్రవరి 4

"పరిశ్రమలు స్థాపించడానికి లైసెన్సులు పొందినవారు తాము వాటిని నిర్ణీత కాలంలో స్థాపించనైనా స్థాపించాలి లేదా మరొకరికైనా అవకాశం ఇవ్వాలి వచ్చే జూన్ మాసము లోపుగా లైసెన్సుదారులు కొత్త నూలు మిల్లుల స్థాపన విషయమై తగినంత కృషి చేస్తే సరేసరి. లేదా వాటిని స్థాపించడ నికి ఇతరులకు లైసెన్సులు యివ్వవలసివస్తుంది" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడు ఇక్కడ గట్టిగా హెచ్చరించారు

ఇక్కడ నేడు 12000 కదుళ్లతో ఉత్పత్తిని ప్రారంభించిన నటరాజస్పిన్నింగ్ వీవింగ్ మిల్లుకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తూ, కేవలం 18 మాసాలలో ఈ మిల్లులో ఉత్పత్తిని ప్రారంభించకలిగినందుకు మిల్లు యజమానులను అభినందించారు.

ఈ ఉత్సవ సభకు ఆర్థికమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

మిల్లు డైరెక్టర్ల బోర్డు తరఫున శ్రీ లోకనాథమొదలియార్ ముఖ్య మంత్రికి,ఆర్థిక మంత్రికి స్వాగతం చెప్పారు. ఈ మిల్లు స్థాపన విషయంలో అవసరమైన ఆర్థిక సహాయం ఒనగూర్చడానికి ముఖ్యంగా ముఖ్య మంత్రి గావించిన సహాయ సహకారాలకు ఆయన కృతజ్ఞత తెలిపారు.

నటరాజ నూలు మిల్లుకు ప్రారంభంగావించుతూ ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు:

"ఆంధ్రలో విరివిగా పరిశ్రమలు స్థాపన చేయాలనేది ప్రభుత్వం సంకల్పం. ఇందులో ఆంధ్ర, ఆంధ్రేతర అనే సమస్య లేనే లేదు.

"మన రాష్ట్రంలో 18 నూలు మిల్లులు స్థాపించడానికి గతంలో లైసెన్సులు ఇచ్చారు. కాని వాటిలో రెండు, మూడు మిల్లుల విషయమై అనుమానాస్పదంగా ఉన్నది.

"మేము ఒకటి చేయదలిచాము. జూన్ నెలవరకు ఈ మిల్లుల విషయం చూసి ఆ పనికి కూడా వాటి స్థాపన విషయంలో ఎలాంటి వర్య తీసుకొనకపోయినట్లయితే, ఆ లైసెన్సులు రద్దు చేసి వేరేవారికి లైసెన్సులుఇవ్వవలసి ఉంటుంది

"పోపికకు కూడా కొంత పాడు ఉంటుంది. గాటిలో కుక్క విధానం మంచిది కాదు. అందువల్ల ఇంతవరకు నూలుమిల్లులను స్థాపించడానికి ఎలాంటి చర్యలు తీసుకొనని లైసెన్సుదారులకు ఆఖరుసారిగా ఒక హెచ్చరిక గావించి జూన్‌లోపుగా తగిన కృషి గావించినట్లయితే వారి లైసెన్సులను రద్దుచేసి ఇతర పరిశ్రమ దారులకు ఇవ్వవలసి ఉంటుంది.

ముఖ్య మంత్రి ఇంకా ఇలా అన్నారు:

"ఈ నూలుమిల్లు ఉన్న ఆదిలాబాద్ గోదావరి తీరాన ఉన్నది. ఈ తీరాన్ని గురించి సమగ్ర పరిశోధన జరగలేదు. ఉదా హరణకు ఈ నూలుమిల్లుకు కావలసిన ఒక రకం పత్తి ఇచ్చట పండించేందుకు కృషి జరగాలి. ఈ మిల్లు యజమానులు తమమిల్లు స్థాపనవల్ల స్థానిక రైతాంగానికి లాభాలు స్థానిక ప్రజలకు ఉద్యోగావకాశాలు ఇవ్వగలరని ఆశిస్తున్నాను.

"ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన జిల్లా అన్నదానితో నేను ఏకీభవించను. అభివృద్ధికి అవకాశాలు ఎన్నో ఉన్నాయి. వాటిని సక్రమంగా వినియోగించుకోవాలి.

"ఈ సందర్భంలో నేను ఒక విషయాన్ని చెప్పదలచాను. ఇక్కడకు ఉద్యోగులను నియమించినపుడు వారు ఏదో శిక్షగా ఈ జిల్లాకు బదిలీ చేస్తున్నారని భావిస్తున్నారు. ఇది పొరపాటు.

"అందువల్ల, ఈ జిల్లాకు బదిలీ చేయబడినవారు ఇక్కడకు రాకుండా ఏదో సాకుతో జాప్యం చేసినపుడు కాని, నిరాకరించినపుడు కాని వారికి, ఏదో రకమైన శిక్ష వేయక తప్పదని హెచ్చరిస్తున్నాను.

"అలాంటివారిని వారి ఉద్యోగంలో ఒక మెట్టు క్రిందికి దించుతాము. ప్రతివారు హైదరాబాదులోనే ఉంటామంటే సహించేది లేదు." అయినా హైదరాబాదులో ఏముందని ఎక్కువ ఖర్చు తప్ప (నవ్వులు)

ముఖ్య మంత్రి తమ ప్రసంగంలో ఇక్కడ ఆర్థిక వ్యయప్రయాసకోర్చి మిల్లును స్థాపించిన శ్రీ వంచగుల మార్యనారాయణగారికి, శ్రీ లోకనాథమొదలియార్‌గారికి ధన్యవాదాలర్పించారు.

ఆదిలాబాద్ జిల్లాలో మరొక నూలుమిల్లు

ఆదిలాబాద్ జిల్లాలో సహకార రంగంలో మరొక నూలు మిల్లును ఏర్పాటు చేయదలచినట్లు కూడా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఈ సందర్భంలో వెల్లడించారు.

ఆర్థిక మంత్రి తమ ప్రసంగంలో పరిశ్రమలకు ఆర్థిక సహాయ సంస్థలు, బ్యాంకు ఎలాంటి సదుపాయాలు కలుగచేస్తున్నవో అలాంటి సదుపాయాలే వ్యవసాయ దారులకు కూడా ఇవ్వాలన్నారు.

చైనా సహా 5 అగ్రరాజ్యాల చర్చలు: డిగోల్ సూచన

పారిస్, ఫిబ్రవరి 4

సమితి సుస్థిరతను పునర్నెలకొల్పడానికి చైనానుకూడా కలుపుకొని, ఐదు అగ్రరాజ్యాల సమావేశాన్ని జరుపవలెనని ఫ్రాన్స్ అధ్యక్షుడు శ్రీ డిగోల్ నేడు సూచించారు.

(ఫ్రాన్స్ సమితిని ప్రస్తుతం ఉన్న విపత్కర స్థితినుంచి కాపాడాలని మనస్ఫూర్తిగా కోరుతోందని శ్రీ డిగోల్ వెయ్యిమంది పత్రికలవారితో ప్రసంగిస్తూ అన్నారు.

"అయితే మాస్కో, లండన్, పెకింగ్, పారిస్‌లు ఈ విషయంపై ఒక అభిప్రాయానికి రావడం చాలా ముఖ్యమన్నది వేరే చెప్పక్కరలేదు"

సమితి 'శాస్త్రోక్తంగా' లేకపోవడంవల్లనే దాని పరువు ప్రతిష్టలు కుంటువడ్డాయని, ఇప్పుడు తిరిగి అది దాని ప్రణాళికా లియమాలకు వెళ్లాలని శ్రీ డిగోల్ అన్నారు. కాని దీనికి ముందు రష్యా, అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్‌ల మధ్య ఒడంబడిక కుదరాలన్నారు.

భాషా సమస్యపై ప్రభుత్వం ప్రకటన

ఈ వారంలో వెలువడగలదని

మద్రాసు ముఖ్యమంత్రి వెల్లడి

మద్రాసు, ఫిబ్రవరి 4 : అనవసరమైన భయాందోళనలను తొలగిస్తూ, విపర్యయాలు సమాధానమిస్తూ ఈ వారాంతంలోగా భాషా సమస్యపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయగలదని ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నేడు పత్రికలవారికి తెలియజేశారు.

30 సంవత్సరాల కాలానికి కాకుండా ఇంగ్లీషు నిరవధికంగా కొనసాగగలదని ప్రధాని చేసిన ప్రకటనకు ముఖ్యమంత్రి హర్షం వ్యక్తంచేశారు.

రాజకీయుపక్షాలు స్వప్రయోజనాలకు విద్యార్థులను వినియోగించుకొనడానికి అనుమతిస్తున్నందుకు ఆయన విచారం వ్యక్తం చేశారు.

అస్సాం, నిషా మణిపూర్, నాగాలాండ్ త్రిపుర, లేకార్నిల్ ప్రాంతాలు, అండమాన్, నికోబార్ ఇస్లాండ్ దీవులకు చెందిన 27 మంది కొండజాతి నాయకులు కీతం శనివారంనాడు ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకున్నారు

అధికోత్పత్తి నిమిత్తం :

రైతులకు వాణిజ్య బ్యాంకులచే అప్పులు

ప్రభుత్వ ధాన్య వ్యాపారం

అధ్యక్షులు శ్రీ పాయ్ వెల్లడి

విజయవాడ, ఫిబ్రవరి 4 :

"తాను పండించిన పంటకు రైతుకు గరిష్ఠ ధర రాబట్టి పెట్టడం, ప్రజలకు వీలైనంత తక్కువ ధరలకు ఆహార ధాన్యాలు లభింపజేయ్యటం ప్రభుత్వ ఆహార ధాన్యాల వ్యాపార సంస్థ ప్రధాన లక్ష్యమని ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ టి ఎ. పాయ్ తెలియజేశారు.

రైతుకు సహకార బ్యాంకుల ద్వారానే కాక, వ్యాపార బ్యాంకుల ద్వారా కూడా తగువరపతి సమకూర్చి ఆహారోత్పత్తిని అధికం చేసేందుకు తమ సంస్థ తోడ్పడుతుందని, ఈ కృషిలో సహకరించడానికి అప్పుడే కొన్నివ్యాపారబ్యాంకులు సంసిద్ధత తెల్పాయని కూడా శ్రీ పాయ్ ఈ ఉదయం ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు.

రైతుకు తనవద్దనున్న విత్తల మీద పూర్ణ పరపతి సౌకర్యం ఇవ్వటమే కాక తమ సంస్థ పంట పండించేందుకు కూడ పరపతి సౌకర్యం కలుగజేస్తుందని శ్రీ పాయ్ ప్రకటించారు.

"ప్రస్తుతం ప్రభుత్వం రైతుకు కొంత పరిమితిని మించి అప్పు ఇవ్వటంలేదు. ఆహార కార్పొరేషన్ ద్వారా రైతు యొక్క భూమి విస్తరణను పట్టి అతడు పండించగల అవకాశాలను పట్టి ఎంతైనా పరపతి ఇవ్వడానికి కార్పొరేషన్ కృషి చేస్తుంది. ఈ పరపతి, ఎరువు కొనుక్కోటానికి కావచ్చు, ట్రాక్టరు కొనటానికి కావచ్చు పంపు సెట్టు కొనటానికి కావచ్చు, భూమి కౌలుకు విషయంలో కావచ్చు. రైతు అవసరి కోసరమే పరపతి సౌకర్యం వినియోగించుకుంటున్నాడా ? బుణాన్ని బకాయి లేకుండా తీరుస్తున్నాడా ? లేదా అనేదే కార్పొరేషన్ ముఖ్యం." అని ఆయన వివరించారు.

ఈ పరపతి సౌకర్యం రిజర్వు బ్యాంకుసహాయంతో సహ సహకార బ్యాంకులు ద్వారా లభించగలదనీ, వ్యాపార బ్యాంకులను కూడ ఈ రంగంలో ప్రవేశించమని అర్థిస్తూన్నామని శ్రీ పాయ్ అన్నారు.

ఇప్పటికే అనేక మంది బ్యాంకుల అధికారులతో సంప్రదించామని వారందరు ఈ రంగంలో ప్రవేశించడానికి ఎంతో ఆతురత ప్రదర్శించారని శ్రీ పాయ్ తెలియజేశారు. అయితే మన దేశంలో భూమి చిన్నచిన్న ఖండములుఉన్నదని అందువల్ల ఇంతమందిరైతులకు పరపతి అందజేయటానికి బ్యాంకులకు తగినంత యంత్రాంగం ఉండవలయునని, బ్యాంకులు ఈ విధిని సక్రమంగా నిర్వహించగలవనే తమ నమ్మకమని ఆయన వెల్లడించారు.

వీలైనంతవరకు పసు తంఉన్న పసతులను వాడుకోటమే తమ లక్ష్యమని, వివిధ సంస్థలు కల్పించే పసతులకు తాము కూడా సహాయపడి, వాటిని సకాలంలో ఇంకా యెక్కువగా చేయటానికి కృషిచేస్తామని శ్రీ పాయ్ అన్నారు.ఎరువులు సకాలంలో అందటంలేదని రైతులు ఆందోళన పడుతున్నారు కాబట్టి ఎరువుల నిల్వచేసి రైతుకు నష్టంయిచేసే ఆలోచన కార్పొరేషన్‌కు ఉన్నదా? అని "ఆంధ్రపత్రిక" ప్రతినిధి అడిగగా శ్రీ పాయ్ వీలైనంతవరకు ఇప్పుడున్న యంత్రాంగంతో పోటీపడడం తమ లక్ష్యంకాదనీ అయితే సకాలంలో ఎరువులు ఎందుకు అందటంలేదో పరిశీలించి యిబ్బందిని తొలగించటానికి ప్రయత్నం చేస్తామని ఆయన చెప్పారు. సరసరి రైతు ఇంటికే ఎరువులు సప్లయిచేసే విషయాన్ని ఎరువుల కంపెనీలతో సంప్రతింపులు సాగిస్తున్నామన్నారు.

కార్పొరేషన్ కేవలం లాభంతో సాగించే వ్యాపార సంస్థకాదని, అయితే వ్యాపార సద్ధతుల

(మిగతా 2వ పేజీ చూడండి)

నాణ్యంకాపాడడమే కార్పొరేషన్ లక్ష్యం

మిల్లర్ల, రైతుల సహకారానికి శ్రీ పాయ్ విజ్ఞప్తి

విజయవాడ ఫిబ్రవరి4—"మిల్లర్లు, రైతులు తోడ్పడితేనే ఆహార కార్పొరేషన్ సక్రమంగా వ్యవహరించ కలుగుతుంది. మిల్లర్లు, రైతుల మీద సంపూర్ణవిశ్వాసం ఉంచి కార్పొరేషన్‌కు, మీ సహకారం అర్థించటానికి ఇక్కడకు వచ్చాం పరస్పర సహకారంతో ఉత్తమ రకం బియ్యం దిగుమతి చేసి కార్పొరేషన్‌కు, ఆంధ్రదేశానికి, ఆంధ్ర ప్రభుత్వానికి, ఆంధ్ర మిల్లర్లకు, రైతులకు మంచి పేరు తెద్దాం." అని తూర్పు పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల రైసుమిల్లర్ల సభలో భారత ఆహార కార్పొరేషన్ అధ్యక్షులు ఉద్బోధించారు.

కృష్ణాజిల్లా రైసుమిల్లర్లు, అండ్ ఆయిల్ మర్చంట్సు పోలులో జరిగిన ఈ సభలో దాదాపు వంద మంది మిల్లర్లు పాల్గొన్నారు. ఈ సభలో శ్రీ పాయి భావాలను తెలుగులో వ్యక్తం చేస్తూ అన్ని విధాలా రైతులకు, మిల్లర్లకు తోడ్పడి అధికోత్పత్తిని, మేలురకపు ధాన్యాన్ని పండించి అధికోత్ప

బందరు రేవు అభివృద్ధికి 50 లక్షలు

4 వ ప్రణాళికలో కేటాయించాలని

కృష్ణాజిల్లా పజా ప్రతినిధుల తీర్మానం

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి) బందరు, ఫిబ్రవరి 4 :

"నాల్గవ ప్రణాళిక కాలంలో బందరు రేవు అభివృద్ధికి రూ 50 లక్షలు కేటాయించమని" కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ నేటి సాయంత్రం కృష్ణాజిల్లా పార్లమెంటు, శాసనసభల, శాసన పరిషత్తు సభ్యుల, మున్సిపల్, పంచాయతీరాజ్, వాణిజ్య సంస్థల, జిల్లాలోని ప్రముఖుల సంయుక్త సమావేశంలో తీర్మానించారు.

పురమందిరంలో జరిగిన ఈ మహాసభకు శాసన పరిషత్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ బ్రహ్మయ్య తాను బూర రేవు గురించి మంత్రి శ్రీ అప్పారావుతో చర్చించానని,ఆయన రేవు అధికారితో మాట్లాడారని అన్నారు. "త్వరలోనే శ్రీ కె. ఎల్. రావు, రాష్ట్ర మంత్రి శ్రీ సుబ్బారెడ్డి రానున్నారు".

శ్రీ బ్రహ్మయ్య చిన్నరేవుం అభివృద్ధి ప్రభుత్వ కర్తవ్యమని—రేవు అభివృద్ధి అన్నివర్గాల ప్రాతినిధ్యంతో ఒక సంఘం అవసరమని అన్నారు.

మంత్రి అప్పారావు సభను ప్రారంభిస్తూ "3 వ ప్రణాళికలో రేవుల అభివృద్ధి తలపెట్టాం, ఇదంతా అంటే రేవుల అభివృద్ధి వాణిజ్యాభివృద్ధిలోకి వస్తుంది. తద్వారా దేశాభివృద్ధి జరుగుతుంది" అన్నారు.

పోర్టర్‌పున్న రేవులను బందరుతో పోల్చడం భావ్యం కాదన్నారు. తాను మరోసారి శ్రీ కె. ఎల్. రావుతో కలిసి వస్తానని రేవు అభివృద్ధి సహేతుకమైన కోరిక అని వారన్నారు.

కృష్ణాజిల్లామండలి అధ్యక్షులు శ్రీ ముసునూరి జగన్నాధరావు రేవు అభివృద్ధికి మండలి చేసిన పనులు వివరించారు.

జాతీయ పోర్టుబోర్డు సభ్యులు శ్రీ యన్. భక్తవత్సలం :

రేవు అభివృద్ధిదశలో ఉన్నప్పుడు యితర వాణిజ్యం కూడా పెరిగి, బందరు రాష్ట్రంలో ప్రముఖస్థానం పొందగలుగుతుంది" అన్నారు.

మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు, శాసనసభ్యులు శ్రీ పెద శింగు లక్ష్మణరావు, పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటస్వామి, చంద్ర రామలింగయ్య, జల్లి రామారావు ప్రసంగించారు. శ్రీ నాయ్డు నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకట స్వామి : "కృష్ణపట్నం, రేవు అభివృద్ధి జరిగితే, మద్రాసుతో పోటీపడే రేవు కాగలదనేది సాంకేతికంగా అందరూ అంగీకరించక తప్పదు" అని పేర్కొన్నారు.

సమావేశంలో చేసిన మరికొన్ని తీర్మానాలు :

"ప్రభుత్వమునకు చెందిన వాణిజ్యపరమైన బందరురేవు నుండి 1965 ఏప్రియల్ 1 తేదీనుండి ఇనుపరాయి ఎగుమతులను నిలుపుదలకు చేసిన నిర్ణయాన్ని ఉపసంహరించి యథాప్రకారం రేవులో పని కొనసాగించేందుకు ఈ యం. యం. టి పి సభ్యులు చర్యతీసుకోవాలని" కోరారు. (ఎం. ఎం. టి పి మెనరల్సు అండ్ మెటల్సు ట్రేడింగ్ కార్పొరేషన్.)

"వరుసగా 2 ప్రణాళికల కాలంలో కేటాయించిన ఈ రేవు అభివృద్ధి పథకం అమలు జరుపకపోవటం జరిగినదని, 3 ప్రణాళికలో కేటాయించిన రూ 25 లక్షలు బందరురేవుకుచెంది నిలవున్న రూ. 10 లక్షలు హెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుపనందుకు విచారాన్ని వ్యక్తం చేస్తూ, తక్షణం ఈ మొత్తం వ్యయపరిచి బందరురేవుకు సకల సదుపాయాలు కల్గించమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

"జాతీయ పోర్టుబోర్డు రూపొందించిన పద్ధతిలో రేవును మధ్యతరగతి రేవుగా అభివృద్ధి పరుచుటకు రేవు ముఖద్వారములు కావలసిన రాతిగోడలు సత్వరం నిర్మించాలని వార్పును సముద్ర ముఖద్వారమునకు దగ్గరలో నిర్మించాలని, వాడకానికి పనికిరాని ప్రెస్టర్సును తొలగించి, కొత్తవాటిని ఏర్పాటుచేసి, సుకరమైన నావిగేషన్ ఈ రేవులో జరిగేటట్లు చూడవలసినదిగా" రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

"దేశీయ నౌకాపరిశ్రమ అభివృద్ధికి కావలసిన "పాయిలింగ్ వెసల్సు ఇండస్ట్రియల్ ఎస్టేటు" ఏర్పాటుకు తగుచర్యలు తీసుకోవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అర్థించారు

"జాతీయ పోర్టుబోర్డు గతంలో రెండు పర్యాయములు బందరురేవుకు పోర్టుట్రస్టు ఏర్పాటు చేయాలని చేసిన సిఫారసు, రాష్ట్ర ప్రభుత్వంవారు అమలుపరిచి, క్రమబద్ధంగా రేవు అభివృద్ధి జరిపించాలని, రేవు పోదా పెంచాలని" తీర్మానించారు

నేటి ఈ సమావేశంలో జరిపిన తీర్మానాలు, నిర్ణయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివరించేందుకు, కార్యక్రమాలు అమలుకు కావలసిన చర్యలు తీసుకునేందుకు ఒక రాయబారవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ సంఘంలో శ్రీయుతులు సన్నాల వేణుగోపాలరావు, ప్రసింగ్ లక్ష్మణరావు, యన్. భక్తవత్సలం, మాగంటి అంకిరీడు, మండలవెంకటస్వామి, ముసునూరి జగన్నాధరావు, మండలి వెంకటకృష్ణారావు, పిన్నమనేని పోటేశ్వరరావు, అంజద్ అలీఖాన్, టి వి యన్ చలపతిరావు, జి. యస్. రాజు, జల్లి రామారావు లున్నారు.

ఈ ఏడు ఆహారోత్పత్తి 8.7 కోట్ల టన్నులు

"ఈ ఏడాది ఆహారోత్పత్తి 8 కోట్ల 70 లక్షల టన్నుల మేరకు వుండవచ్చునని తాను ఆశిస్తున్నట్లు కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ ఒక అమెరికన్ వాణిజ్య బృందానికి చెప్పారు.

మూడోప్రణాళికాంతానికి మరో 5 నుంచి 7 మిలియన్ టన్నుల ఉత్పత్తిని పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, తద్వారా 92 నుంచి 93 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధ్యం కాగలదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. అయితేఅప్పటికీ 100 మిలియన్ టన్నులు సాధించా లన్నది మన ధ్యేయం. అది అలా వుంచి నాలుగవ ప్రణాళికాకాలంలో సాలీనా 5 శాతం దాకా పెరుగుదల వుండగలదని తాను నమ్ముతున్నామన్నారాయన.

జనాభా పెరుగుదలకీ, ఆహారోత్పత్తికీ మధ్య పెద్దతేడా వున్నదనీ, యీ తేడాను సమన్వయించే యత్నం ప్రభుత్వం చేస్తోందని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించారు. "అంతే కాక దిగుమతులను యీ ఏడాది యెక్కువగా నిల్వలను వాడుకోగల పరిస్థితులు అనుకూలిస్తున్నాయి" అన్నారు.

ఉత్పత్తి పెంపొందించడానికి సాంకేతిక సేద్య పరికరాలను వాడడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు శ్రీ సుబ్రహ్మణ్యం. మేలురకం విత్తనాలను దిగుమతి చేసుకోగల అవకాశాలను యింకా ఎక్కువ చేయాలని ప్రభుత్వం తలపోస్తోంది. అలాగే ఎరువులు, యితర సేద్యపరికరాలకు అవసరమైన వస్తువులను కూడా దిగుమతి చేసుకోవాలని ఎంట రక్షణ పరికరాలను పటిష్ఠం చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

పోచంపాడు ప్రాజెక్టుకు వచ్చే ప్రణాళికలో 30 కోట్లు ఖర్చు

—ముఖ్యమంత్రి వెలడి

("ఆంధ్ర పత్రిక"ప్రత్యేక ప్రతినిధి)

నిర్మల్, ఫిబ్రవరి 4 : పోచంప్రాజెక్టు నిర్మాణానికి 4 వ ప్రణాళికలో ఏటా 6 కోట్లు చొప్పున 30 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టవలసివుంటుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి వివరించారు.

ప్రాజెక్టుస్థలాన్ని సందర్శించి వచ్చిన తరువాత ఆయన నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం మార్చి 31 వ తేదీవరకూ ఒకకోటి ఖర్చు పెడుతున్నామని, వచ్చే సంవత్సరం ఒకటిన్నర కోటి నుండి 2 కోట్లవరకు ఖర్చుపెట్టనున్నామని చెప్పారు.

ఉదయం ముఖ్యమంత్రి పోచంపాడు ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించడానికి వెళ్లినప్పుడు వారివెంట పి. డబ్ల్యు. డి. అడిషనల్ సెక్రటరీ జి. ఎ. నరసింహారావు, చీఫ్ ఇంజనీరు మల్లారెడ్డి ఉన్నారు.

పోచంపాడుప్రాజెక్టు మూలంగా 5, 6 లక్షల ఎకరాల బీడుభూమి సుక్షేత్రం కాగలదని ముఖ్యమంత్రి అన్నారు. దాదాపు 8 వేలమంది కార్మికులు ఇప్పుడు ప్రాజెక్టు నిర్మాణంలో పనిచేస్తున్నారు. గోదావరినది ఉత్తరభాగంలో మట్టికట్ట నిర్మాణం అవుతుంది. దక్షిణపుతైపు సున్నపురాయికట్టడం పని పూర్తి అయింది.

నిజలింగప్ప అస్వస్థత

కాలికట్, ఫిబ్రవరి 4 : మైసూర్ ముఖ్య మంత్రి శ్రీ నిజలింగప్ప అస్వస్థులైనందున నగరంలోని ఆయన కార్యక్రమాలన్నీ రద్దు కాబడ్డాయని తెలుస్తోంది.

కామన్వెల్తు ప్రధానుల సభ

లండన్, ఫిబ్రవరి 4 : ఈ ఏడాది జూన్ నెల రెండోపక్షంలో కామన్వెల్తు ప్రధానుల సభ జరుగుతుందని శ్రీ హెరాల్డ్ విల్సన్ ప్రకటించారు.

అతి మూత్ర రోగులందరికీ ఉచిత సలహా

మూత్రము ద్వారా చక్కెర పెరవడము "మెల్లిటస్" అతిమూత్రవ్యాధి. (Diabetes Mellitus) తక్కెరలేకుండ తరచుగా మూత్ర విసర్జన జరుగుట "ఇన్‌సిపిడస్" అతి మూత్రవ్యాధి (Diabetes Insipidus) అనబడును. అమిత ఆకలి, దాహము శరీరమంతా పోట్లు, జరుపు తగ్గిపోవుట ఈ వ్యాధి యొక్క ముఖ్య చిహ్నములు. ఇవిగాక, చర్మవ్యాధులు, దురద, మూత్రకోశము, పాలెయము బంధింపబడుట మున్నగునవి గూడ పొడసూపవచ్చును. వీటికి వెంటనే తగుచర్య తీసికొనకున్నచో దృష్టిమాంద్యము, నిద్రలేమి, కీళ్లవాతము, మానసిక శారీరక శ్రమలయందు అయిష్టత మున్నగువాటికి దారి తీయ వచ్చును. ఇటువంటి లక్షణములతో బాధపడుచున్న రోగులు, ఇన్‌జెక్షన్లు, కఠిన పథ్యములు, ఉపవాసములు లేకుండ తమ వ్యాధిని నివారణ చేసుకొనుటకు తగిన ఉచిత వైద్యసలహా కొరకు మాకు వ్రాయవచ్చును. మించిపోక ముందే మాకు వ్రాయండి

VENUS LABORATORIES (\ ) P. O. Box No. 587 CALCUTTA-1.

తప్పిపోయినాడు

వయసు 17 సంవత్సరములు, సుమారు 5 అడుగులు ఎత్తు, రంగు ఎఱుపు, ఎడమచేతిపైన నల్లని మచ్చ వున్నది. ఈ కుర్రవాని ఎవరియినా తెచ్చి అప్పజెప్పినను, లేదా తెలిపినను వారికి బహుమానము ఇవ్వబడును.

మురళీ! మీ అమ్మ మీ కొరకు విచారంతో జబ్బుపడినది. ఎక్కడవున్నది తెలిపితే డబ్బు పంపెము. వెంటనే ఇంటికి తిరిగి రావలెను.

రె. మురళి

(సం) రె. రాజయ్య
1—8—57, సెంథర్‌ఘాస్ట్ రోడ్డు,
సికిందరాబాదు—3, (ఆం. ప్ర)

అన్నిప్రాంతాలవారూ గొప్పచిత్రం అన్నారు!
మీరుచూశారా?



టెండరు నోటీసు

ఆగిరిపల్లి పంచాయతి

ఈ దిగువ ఉదహరించిన సామానుల సప్లయి చేయుటకుగాను సీలు వేసిన టెండర్లు ఆగిరిపల్లి పంచాయితీ కార్యాలయమునందు ది. 15-2-65 వ తేదీ సాయంకాలము 3 గంటల వరకు ఆగిరిపల్లి గ్రామ పంచాయితీ కార్యనిర్వహణాధికారికి గాని, వారి వద్ద అధికారము పొందినవారికి గాని స్వీకరించబడును. అదే రోజు సాయంకాలము 3-30 గంటలకు హాజరు అయిన టెండరుదారుల సమక్షమున వచ్చిన టెండర్లు తెరువబడును. టెండరు షరతులకు లోబడి టెండరు పెట్టవలెను.

1. ఈ పంచాయితీకి కావలసిన కుర్చీలు 5, ఒక ఫేం కుర్చీ, ఒక డాయరు 4 రేడియో డాయరులు సప్లయి చేయుట.
టెండరు డిపాజిట్టు రూ. 20 లు.

2. ఈ పంచాయితీకి రబ్బిష్ తొలుటకు కొయ్య బండి సప్లయి చేయుట.
టెండరు డిపాజిట్టు రూ. 20 లు.

3. ఈ పంచాయితీకి స్కూలు బల్బులు 40 Volts గలవి 100 బల్బులు, మరియు 2 అడుగులు పొడవుగల ట్యూబ్ లైట్లు రెండు చొప్పున ఒక డూప్‌కు అమర్చి 15 డూప్‌లు సప్లయి చేయుట.
టెండరు డిపాజిట్టు రూ 20 లు.

4. ఈ పంచాయితీకి పబ్లిక్ పైపులు పిల్చుటకు యూనిఫాం డ్రెస్ సప్లయి చేయుట.
టెండరు డిపాజిట్టు రూ 10 లు.

N.B:— వివరములు ఆఫీసు పనివేళలందు తెలుసుకొని వచ్చును

(Sd) వి. వెంకటేశ్వర్లు
కార్యనిర్వహణాధికారి.

క్రౌన్ - మద్రాసు
4-2-65 తేది నుండి
రోజూ 3 ఆటలు
అనురూపా పిక్చర్స్
'అనురాగం'
దర్శకత్వం : రామినీడు
సంగీతం పెండ్యాల
తారలు: భానుమతి. హరనాథ్ గుమ్మడి. సావిత్రి జానకి జి. వరలక్ష్మి, వాసంతి. రమణారెడ్డి.

కప పేలము

(భారతి ప్రభుత్వము)

అండమాన్ టింబర్ డిపో

భవన నిర్మాణమునకును, ఫర్నిచర్ సామానులు తయారుచేయుటకును మిక్కిలి యుపయోగము కోయబడినకలప సుమారు 300 టన్నుల భహిరంగవేలము లో 8 ఫిబ్రవరి 65 తేదీన విక్రయింపబడును. పూర్తి వివరములు యింకింది సంతకముదారునితో సంప్రదింపగోరడమైనది.

జె. కె. మెహతా,
అసిస్టెంటు కన్‌సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్
అండమాన్ అండ్ నికోబార్ టింబర్ డిపో;
మద్రాసు-9.

గ్రామ్స్ CURJAN ఫోన్ 23795

చీమకుర్తి పంచాయితీ - టెండరు నోటీసు

ఈ దిగువ పేర్కొనిన 12-2-65 తేది సాయంత్రము 4 గంటలవరకూ టెండర్లు కార్యనిర్వహణాధికారికి తీసుకొనబడి అదేరోజు సాయంత్రము 4-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును. నిర్ణీతమైన ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేయవచ్చును.

నం	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు
1	మల్లవల్లివారి వీధిలో యిటీడ్ రోడ్డుకు రిటెయినింగు గోడలు కట్టుట ...	రు. 2,800/-	రు. 140/-
2	శీలంవారి వీధికి రిటైనింగు గోడ కట్టుట ...	4,700/-	235/-
3	31-3-1965 తేదీనాటికి పిచ్చిమొక్కలు చెత్త తీసివేయుట ...	—	10/-
4	ఊడ్చు చెత్త లాగుడుబండి సప్లయి చేయుట ...	—	2/-

ఇతర వివరములకు ఆఫీసు పనివేళలో కార్యాలయములో తెలుసుకొనగలరు.

చీమకుర్తి 12-2-65 } (సం) కె. వెంకటచలం, కార్యనిర్వహణాధికారి

విజయవాడ మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ క్రింది తెలిపిన సరుకులను సప్లయి చేయుటకు నిర్ణీతఫారములో సీలువేసిన టెండర్లు ఆఫీసు యావాకి 19-2-1965 తేదీ మధ్యాహ్నం 3-00 గంటలలోగా చేరేటట్లు కోరబడుచున్నవి కమిషనరువారిచే అదేరోజు టెండర్లు సాయంత్రము 4-00 గంటలకు తెరవబడును. టెండరుపై ముద్రితమైన షరతులను మునిసిపల్ బజారులో చెల్లించి ఫారమును పొందవలెను ఇతర వివరములు అవసరమైనచో మునిసిపల్ హెల్త్ ఆఫీసరు గారి కార్యాలయమునుండి 16-2-65 తేదీ మధ్యాహ్నం 2-30 గంటలలోగా పొందవలెను ఇతర వివరములు అవసరమైనచో మునిసిపల్ హెల్త్ ఆఫీసరు గారి కార్యాలయమునకు డి ఆఫీసు పనివేళలో తెలుసుకొనవచ్చును.

మ. నెం	సరుకు పేరు	టెండరు డిపాజిటు	అదనపు డిపాజిటు	టెండరు ఫారము ఖరీదు
1	63 64 నంబరు మునిసిపాలిటీ కార్మికులకు మరుగుదొడ్డి యూనిఫారం సరఫరాకు (ఏ హెచ్ స్పెసిఫికేషన్) కాకి బట్టలు యూనిఫారం సప్లయి చేయుట	43/-	43/-	3/-
2	పారిశుద్ధ్య కార్మికులకు బిళ్ళలు గల్గిన పాటు బెల్టు కాకి చొక్కాలు గల డస్కులు సప్లయి చేయుట	90/-	90/-	2/-
3.	పాడైన సప్లయి చేసిన బూట్ పాలిషింగ్ బ్రష్ సప్లయి చేయుట	35/-	35/-	2/-

విజయవాడ 2-2-65 } (సం) జి. సోమసుందరం, కమిషనర్ ఇన్-చార్జి.

మద్రాసు రైల్వే

మద్రాసు బీచ్ - తాంబరం స్టేషనుల మధ్య వేగముగా వెళ్ళుటకు ఎలక్ట్రిక్ రైళ్లు ప్రవేశపెట్టబడుచున్నవి.

మళ్ళీ మరొకసారి — తాంబరం మధ్య ఎలక్ట్రిక్ రైళ్లు ప్రవేశపెట్టబడుచున్నవి. 10-2-65 తేదీ నుండి ఎలక్ట్రిక్ రైళ్లు బండ్లు మద్రాసు బీచ్ — తాంబరం మధ్య రెండు వైపులనుండి నడుపబడును.

ఈ బండ్లు మద్రాసు బీచ్, మధ్య తాంబరం మద్రాసు గ్రామ్లు, మాంబళమ అందు ఆగును.

మద్రాసు బీచ్ నుండి తాంబరం వరకు :

	S1	S3
మద్రాసు బీచ్	రా 17-9	18-9
తాంబరం	రా 18-1	19-1

తాంబరంనుండి మద్రాసు బీచ్ వరకు :

	S2	S4
తాంబరం	రా 8-46	9-15
మద్రాసు బీచ్	రా 9-40	10-07

ఈ బండ్లు మద్రాసు గ్రామ్లు—తాంబరం మధ్య ప్రస్తుతపు సీ క్లైను మీదన మద్రాసు బీచ్ మద్రాసు గ్రామ్లు మధ్య ఎలక్ట్రిక్ సబర్బన్ లైనుమీదను ప్రయాణము చేయును ఈ బండ్లు ఆదివారములందును, శెలవు దినములలోను ప్రయాణము చేయవు.

ఈ ఎలక్ట్రిక్ రైలుబండ్లు ప్రవేశములో నెం 646 మరియు 647 మద్రాస్ బీచ్—కాంచీపురం పసింజరు బండి వేళలు మరియు నెం. 616 తాంబరం - మద్రాస్ బీచ్ పాసింజరు బండి వేళలు మరియు కొని ఎలక్ట్రిక్ రైళ్ల వేళలు కొద్దిగా మార్చబడినవి. మరియు నెం 107 మద్రాసు-ధనుష్కోడి పాసింజరు మద్రాస్ ఎగ్మూరు స్టేషన్ నుండి 10-15 గంటలకు బయలుదేరును నెం. 646 మరియు 647 మద్రాసు బీచ్—కాంచీపురం పాసింజరు 10-2-65 తేదీనుండి కోడంబాకములో ఆగవు.

తాకలో వివరములు, టైమ్ టేబుల్ స్టేషన్ మాస్టర్లను అడిగి తెలుసుకోవచ్చును

మద్రాసు 30-1-65 } డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు

పంజాబు కేసరికి ఆంధ్రుల జోహార్లు

వరంగల్లులో

వరంగల్లు, ఫిబ్రవరి 3 : భారత ప్రభుత్వ ఫీల్డు పబ్లిసిటీ విభాగపు, ఆధ్వర్యాన లాలా లజపతిరాయ్ శతజయంత్యుత్సవాలు ఇక్కడ ఆర్ట్స్, సైన్సు కళాశాల, చాంబర్ ఆఫ్ కామర్స్, టీచర్స్ ట్రైనింగ్ పాఠశాలలలో జరిగాయి. ఆయన జీవితాన్ని చూపే ఫిల్ముల ప్రదర్శనలు కూడా ఈ ప్రదేశాలలో జరిగాయి.

ఈ సందర్భంలో ఫీల్డు పబ్లిసిటీ అధికారి శ్రీ వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ, లాలా లజపతిరాయ్, మదనమోహన మాలవ్యా, గోఖలే లాంటి మహత్తర పురుషుల జీవితాలవల్ల నేటి యువకులలో ఉత్సాహం ఏర్పడి, సంక్షేమ సమాజ నిర్మాణానికి అవసరమయ్యే చురుకు తనంకల నాయకత్వం ఏర్పాటు కావాలని అన్నారు.

అధిక లాభాలు, దేశంలో ఆర్థిక అసమాన తలవల్ల ఏర్పడుతున్న ద్రవ్యోల్బణాన్ని అంత మొందించడానికి ప్రతివారు తమ శక్తికొలది సమష్టిగా కృషిచేయాలని ఆయన ప్రజలను ఉద్బోధించారు.

ఒక వారంపాటు జిల్లాలో ఈ ఫిల్ముల ప్రదర్శన జరిగేటట్టు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు.

ఖమ్మంలో

ఖమ్మం, ఫిబ్రవరి 1 : పంజాబ్ కేసరి "లాలాలజపతిరాయ్" జయంత్యుత్సవం ఇక్కడ జిల్లా అంజుమన్‌తరక్కీ ఉర్దూ సంఘ కార్యాలయంలో జరిగింది. సభకు శ్రీ సికిందర్ మొహసిన్ అధ్యక్షత వహించారు. జిలా రచయితల సంఘం అధ్యక్షులు శ్రీ కొలిపాక మధుసూదనరావు లాలాజీ వీరోచిత వ్యక్తిత్వాన్ని, చరిత్రను ప్రశంసిస్తూ రచించిన పద్య పఠనంతో సభ ప్రారంభించబడినది.

ప్రఖ్యాత ఉర్దూ సాహిత్యవేత్తలు శ్రీ షేక్ మహబూబ్‌అలీ ప్రసంగిస్తూ శ్రీ లజపతిరాయ్ భారత జాతీయ సమైక్యతకు, సమగ్రతకు వీరోచితమైన కృషి జరిపిన మహాపురుషుడని వర్ణించారు.

రాష్ట్ర సాహిత్య అకాడమీ సభ్యులు శ్రీ హీరాలాల్ మోరియా తమ ప్రసంగంలో శ్రీ లాలాజీ జీవితంలోని సాహసోపేతమైన ఘట్టాలను పేర్కొన్నారు.

శ్రీ మొహసిన్, దేశానికీ, ప్రజలకూ అన్ని రకాల దాస్య విమోచనాన్ని కలిగించి, ప్రజా హృదయాలలో చెరగని స్థానాన్ని ఆక్రమించిన వీర పురుషుడు, ఉత్తమ దేశభక్తుడు అని శ్రీ లాలాజీ అన్నారు.

ఏలూరులో

లాలాలజపతిరాయ్ జయంత్యుత్సవాలు నిన్న సాయంకాలం జిల్లా పరిషత్తు భవనంలో జిల్లాకలెక్టరు శ్రీ పి. ఎల్. శివరాం గారి అధ్యక్షతను జరిగాయి. జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ గేదెల కనకదుర్గ వెంకటనత్య నారాయణరాజుగారు ఉత్సవాలను ప్రారంభిస్తూ, శ్రీ లజపతిరాయ్ చిత్రపటాన్ని పరిషత్తు భవనంలో ఆవిష్కరించారు.

సర్వశ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం వీరమాచనేని వెంకటనారాయణగార్లు లజపతిరాయ్ సేవలను గురించి ప్రసంగించారు. రివిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీరాంభూపాల్ వందన సమర్పణ చేశారు.

ఈ ఉదయం శ్రీమతి వీరమాచనేని విమలాదేవి అధ్యక్షతను, లాలాలజపతిరాయ్ జీవితమును గురించి స్థానిక పాఠశాలల విద్యార్థులచే వక్తృత్వ పోటీలు జరుపబడినవి. కలెక్టరు సతీమణి శ్రీమతి విశాలాక్షి శివరాం బహుమతి ప్రదానం చేశారు. తెలుగు వక్తృత్వ పోటీలో మొదటి బహుమతి కుమారి వి. సత్యవతికి, రెండవ బహుమతి ఆర్. పి. శ్రీవితిక్స్, ఆంగ్లంలో వక్తృత్వ పోటీలో మొదటి బహుమతి ఎ. సూర్యప్రకాశమునకు, 2వ బహుమతి ఎం. పి. రమేష్‌కు వచ్చాయి.

రాత్రి జిల్లా కాంగ్రెసు ఆధ్వర్యమున జిలా కాంగ్రెసు భవనంవద్ద శ్రీ శీర్ల బ్రహ్మయ్య అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభలో అయ్యన రంగారావు, శ్రీ మహంకాళి రావుగార్లు, అధ్యక్షులు ప్రసంగించారు. తహసీలుదార్ శ్రీ టి.ఎస్.ఆర్. వి. ప్రసాదరావు వృద్ధాప్య పింఛన్ల ప్రణాళిక విషయం విశదపర్చారు. సభికులకు తాంబూలములు వంచిపెట్టబడినవి. జిలా కాంగ్రెసుకార్యదర్శి శ్రీ కమ్ముల సుబ్బయ్య వందనములతో సభ ముగిసింది.

రాజమండ్రిలో

పంజాబు కేసరి స్వర్గీయ లాలాలజపతిరాయ్ శతజయంతి సందర్భంలో, శ్రీవివే ప్రచార పరిషత్తు ఆధ్వర్యమున, శ్రీ విక్రమపోలులో శ్రీ పుసులూరి కోదండరామయ్య అధ్యక్షతను పౌర సభ జరిగింది. లాలాజీ శత జయంతి సందర్భంలో వివేక ప్రచార పరిషత్తు వే-

తెలుపచ్చలకు ఉచిత చికిత్స

సుర్నిక - తెల్ల మచ్చలకు, యితర చర్మ వ్యాధులకు ఆమోఘ నవదివ్యౌషధము పైపూతకు మాత్రమే ఒక వెలకు ఒక సీసా మరుసు ఉచితముగా పంపబడును. ఇంగ్లీషు లోనే వ్రాయండి

Leucoderma Treatment entre,
NO. 19 P. O. KATRASARAI Gaya

SEA
ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్ క్రిట్‌హౌస్, 4వ అంతస్తు, దివీస్ వాచ్ రోడ్, బాంబే 1,
మద్రాసు నాగపట్నం / స్టీమర్ t.s.s. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'
ఇప్పటికే నౌక తేది 10-2-65 న మద్రాసు నుండియు, తేది 11-2-65 న నాగపట్నం నుండి బయలుదేరును
ఇందువలన ప్రయాణీకులు కు కలిగిన యిబ్బందికి మిక్కిలి చింతిస్తున్నాము.
ఏజంటు :
కె. పి. చెక్ మహమ్మద్ కాదర్ & కో
41. లింగిచెట్టి వీధి, మద్రాసు—1.
ఫోన్: 22761 తంతి "SHIPINDIA"

పండకశాల, నాగపట్నము.

ఫోన్: 72 తంతి: 'SHIPINDIA'

నోటీసు

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ డివిజనల్ ఆఫీస్

ఈ కింద పేర్కొనిన కే. అదినారాయణ c/o చాయత్ ఇ. ఓ. సింగనమల, వారి జీవితంపై జారీచేసిన 12796327 నెంబరు పాలసీ పోయినదని నోటీసు దాఖలైనందున యీ నోటీసు ప్రకటించిన ఒక నెలలోగా యిటి ఆక్షేపణలు దాఖల కాకున్నచో, డూప్లికేటు పాలసీ జారీచేయబడునని యీ నోటీ ద్వారా తెలియపరచడమైనది. (సం) బి. రాము
డివిజనల్ మేనేజరు
హైదరాబాద్ తేది 5-2-1965.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (1956 జీవితబీమాకార్పొరేషన్ అక్టు కింద స్థాపింపబడినది.)

శ్రీ యెర్రాప్రగడ నరసింగ్‌ఖాన్‌సింగ్ జీవితముపై ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడుచే జారీ చేయబడిన 75083434 నంబరు పాలిసీ పోయినదని తెలియజేసినందున యీ తేదీ లగాయతు ఒక నెలలోగా మాకెట్టి ఆక్షేపణలు చేరనిచో డూప్లికేటు పాలిసీ జారీచేయబడును.

మచిలీపట్టణం 5-2-65. } T. S. కృష్ణమూరి సీనియరు డివిజనల్ మేనేజరు.

నోటిఫికేషన్

అమలాపురం మునిసిపాలిటీ

హోమియో డిస్పెన్సరీలో మెడికల్ ఆఫీసరుగా నిర్ణయించిన జీతముపై పనిచేయుటకు 'ఎ' క్లాస్ ప్రాక్టీషనర్స్ నుండి దరఖాస్తులు క్రింది సంతకపుదారునిచే 15-2-1965 తేది సాయంత్రము 4-00 గంటల వరకు కోరబడుచున్నవి. ఉద్యోగము తాత్కాలికము.

అర్హతలు—ఆంధ్ర ప్రావిన్షియల్ హోమియోపతిక్ మెడికల్ కాలేజి గుంటూరుయొక్క ఆఖరు సంవత్సరపు విద్యార్థులకు బోర్డు ఆఫ్ హోమియోపతి వారినో అనబడిన డి.హెచ్ ఎం డిప్లమా (వైడ్ G. O (MS) నం 878 Health Dated 13-4-1959)

(సం) ఎం. సుందరరాజన్,
మునిసిపల్ కమిషనర్ & స్పెషల్ ఆఫీసర్,
అమలాపురం, 27-1-1965.

విజయవాడ వార్తలు

జవహర్ జ్యోతి

జవహర్ జ్యోతి ఈ నెల 6వ తేదీ ఉదయం ఏలూరు నుంచి హనుమాన్ జంక్షన్ వద్ద కృష్ణాజిల్లాకు చేరుతుంది. అక్కడ నుంచి గుడివాడ మీదుగా సాయంకాలానికి బందరు చేరి 6వ తేదీ సాయంకాలానికి బందరు రోడ్డు మీదుగా విజయవాడ చేరుతుంది. విజయవాడ పౌరులు దానికి ఘనమైన స్వాగతమిచ్చి శ్రద్ధాంజలి సమర్పించాలని కోరుతూ శ్రీ మరుపిళ్ళ చిట్టిగారు నేడొక ప్రకటన చేశారు.

హనుమాన్ జంక్షన్‌లో జవహర్ జ్యోతికి స్థానిక యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ నూకల సత్యనారాయణ ప్రభృతులు స్వాగతం చెబుతారు.

ఆర్. ఎం ఎస్. శిక్షణ తరగతులు

23వ ఆర్. ఎం. ఎస్. శిక్షణ తరగతులు సమాప్తం సందర్భంలో శ్రీ పి. పి. దాస్ (సీనియర్ సూపరింటెండెంటు) ప్రసంగిస్తూ దీక్షతో ప్రజాసేవ చేయాలని ఉద్బోధించారు. శ్రీ కె. వి. రామయ్య (అసిస్టెంటు—సూపరింటెండెంటు) కూడా ప్రసంగించారు. ఆర్. ఎం. ఎస్. ఉత్తమ చిత్రాలు తయారు చేసిన వారికి బహుమతులు ఇచ్చారు. శ్రీ ఎ. వెంకయ్య (ఇన్‌స్ట్రక్టర్) అభినందనాలు చెప్పారు.

వివేకానంద జయంతి

విజయవాడ, ఫిబ్రవరి 1—శ్రీ రామకృష్ణ సమితి ఆధ్వర్యాన విజయవాడలో శ్రీ వివేకానంద విజ్ఞాన మందిరంలో 23—1—65 నుండి జరుగుచున్న శ్రీ వివేకానంద స్వామివారి 103వ జయంత్యుత్సవములు అత్యంత జయప్రదంగా సమాప్తమైనవి. బొంబాయి శ్రీరామకృష్ణ మిషన్ ఆశ్రమ అధ్యక్షులు శ్రీ స్వామి సంబుద్ధానందజీ మహారాజావారు ఆంధ్ర జింఖానా ఆవరణలో సామూహిక ధ్యాన సంకీర్తన కార్యక్రమం నిర్వహించి భక్తులను సుబోధించారు. స్త్రీ, పురుషులు సుమారు 5000 మంది ఈ కార్యక్రమానికి హాజరయి భక్తి పారవశులైనారు.

రాష్ట్ర మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు గారిచే (గంథాలయ ప్రారంభోత్సవము, మున్సిపల్ చెయిర్మన్ శ్రీ ఖుద్దూస్‌చే ఉచిత వైద్యశాల ప్రారంభోత్సవం, శ్రీ శేషావతారంగారిచే నిత్య ప్రసంగ కార్యక్రమం, అభినయ వాగ్గాంభీర్యముతో శ్రీ బి. పార్థసారథిగారు వినిపించిన శ్రీ వివేకానందుని భారత సోదర సోదరీ మణులకు సందేశము ఈ జయంత్యుత్సవ కార్యక్రమాలలోని విశేషములు.

హైస్కూలు విద్యార్థులలో వక్తృత్వ— వ్యాస రచన పోటీలు నిర్వహించబడినవి. అందుగల్యా గొన్న వారికి శ్రీమతి జయలక్ష్మి గోపినాథ్ బహుమతి ప్రదానం చేశారు.

సర్వశ్రీ పుసులూరి కోదండరామయ్య—ద్రోణంరాజు చినకామేశ్వరరావు—డాక్టర్ తోలేటి కనకరాజు— వి. ఎల్. ఎన్. వెంకట్రామయ్య, అవసరాల రామారావు, మద్దూరి శివరామకృష్ణయ్య, క్రొవ్విడిలింగరాజు, పోతుకూరి సూర్యనారాయణమూర్తి ప్రభృతులు మాట్లాడారు. (స్వ.వి.)

ఆకాశవాణి

| తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9. |

శనివారం, ఫిబ్రవరి 6 :

హైదరాబాద్-ఎ

(405.4 మీ)

ఉ. 6—30 సుప్రభాతం 6—45 భక్తి రంజని 6—55 సూక్తి ముక్తావళి 7—15 సంకీర్తనం 7—30 వాద్యధ్వని 8—15 విజయవాడ వలె మ. 11—45 మాధ్యమిక పాఠశాలలకు 12—15 బి వలె 12—30 కార్మికుల కార్యక్రమం 1—00 గీడియో కళాశాల 1—30 స్వరవల్లరి 2—20 చదువే సభలో 3—00 కన్నడ శ్రోతలకు 3—30 బాలానందం. సా. 6—00 స్థానిక ప్రకటనలు 6—15 ప్రస్తుతాంశం 6—20 బి వలె 7—15 బి వలె 7—30 చిత్రసీమ 7—45 'పునర్వసువు' నాటిక 8—00 బి వలె 8—45 ఈ మాసపు పాట 11—05 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కిడప

(265.5 మీ)

విశాఖపట్నం

(322.6 మీ)

సా. 6—00 నుండి రా. 9—30 వరకు

(89.42 మీ)

ఉ. 6—30 ఎ వలె 8—00 ఎ వలె మ. 11—45 పి. పూర్ణచంద్రరావు 12—30 ఎ వలె 2—01 వేణువు 2—10 లలిత సంగీతం 2—30 వయొలిన్ 3—30 ఎ వలె సా. 6—00 ఎ వలె 6—20 గ్రామస్థుల కార్యక్రమం 7—15 గ్రామస్థుల కార్యక్రమం 7—30 ఎ వలె 8—00 పి. పూర్ణచంద్రరావు 8—45 ఎ వలె 9—15 జానపద గేయాలు 9—30 ఎ వలె 11—05 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6—30 శుభోదయం 6—45 వేంకటేశ్వర సుప్రభాతం 6—55 సూక్తి ముక్తావళి 7—15 సంగీత శిక్షణ 7—30 వాద్యబృందం 8—15 ప్రాంజలి 8—30 ఎస్.బాల మురళీకృష్ణ. మ. 12—30 కార్మికులకార్యక్రమం (హైదరాబాద్‌నుంచిరిలే) (1—30 వార్తలు—వ్యాఖ్యలు 2—00 బొమ్మరిల్లు సా. 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాంతీయ వార్తలు 6—15 ప్రస్తుతాంశం 6—20 గ్రామస్థుల కార్యక్రమం 7—15 గ్రామస్థుల కార్యక్రమం 7—30 అవధాన విద్య 7.45 నాటిక 8—00 కల్పలత 8—45 లలితసంగీతం 9—25 విరామ సంగీతం 9—30 సంగీత కార్యక్రమం 11—05 ప్రసారసమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీ)

ఉ. 6—45 మంగళగానం 6—50 నేటి కార్యక్రమ వివరణ 6—55 అరుల్‌వాక్కు 7—00 తుదిప్పాడల్‌గల్ 7—30 వేణువు 8—00 మధురగీతం. మ. 1—00 కదంబం 1—30 గానమంజరి 2—10 వాద్యగోష్ఠి 2—25 జానకి స్వామినాథన్ సా. 5—30 ఎస్. బాలసుబ్రహ్మణ్యం 6—15 శెయిది కురిప్పుగల్ 8—45 వాద్య సంగీతం 9—00 చిత్రగానం 9—30 సంగీత కార్యక్రమం 11—00 ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

(211.3 మీ) (60.98 మీ)

ఉ. 6—45 మద్రాస్ ఎ వలె 7—15 సుప్రభాతం 7—30 శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం మ. 1—00 మద్రాస్ ఎ వలె 1—40 గీతమంజరి 3—30 ముత్తుక్కువియల్. సా. 5—30 పాశ్చాత్య సంగీతం 6—20 వాతావరణ సూచన 6—20 కార్యక్రమ వివరణ 6—35 వేణువు 7—15 సంగీత మాల 7—30 నాటిక 8—00 ఎ వలె 8.30 ఎస్. బాలసుబ్రహ్మణ్యం 9—45 పాశ్చాత్యసంగీతం 11—05 ప్రసారసమాప్తి.

హిందీ వ్యతిరేక ప్రదర్శకులపై పాండిచ్చేరి పోలీసు లాఠీచార్జి

విద్యార్థుల ప్రదర్శనలు : ప్రభుత్వ చర్యకు నిరసనగా ఎం.పి. లు రాజీనామా చేయాలనితీర్మానం

పాండిచ్చేరి, ఫిబ్రవరి 4 :

పాండిచ్చేరిలోకూడ హిందీవ్యతిరేకోద్యమాలు ప్రారంభమైనవి. విద్యార్థుల వూరేగింపులు, వ్యతిరేక ప్రదర్శనలు జరిగినట్లుగా వార్తలందు తున్నాయి.

నిన్న విద్యార్థులు మహాత్మాగాంధీ రోడ్డులో జరిపిన ఒక వూరేగింపును చెదరగొట్టటానికై పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి చేశారు. ఇద్దరికి తలపై గాయాలు తగిలినవి. మరో ఇరవై మందికి స్వల్ప గాయాలు తగిలినవి.

ఈ వీధిలోని ఒక ఇంటిపై నున్న కాంగ్రెసు జెండాను బలవంతంగా తీసివేసి నల్ల జెండాను ఎగురవేయాలని విద్యార్థులు ప్రయత్నించారట. దీనిని ఇంటిలోని వారు తీవ్రంగా ప్రతిఘటించగా, విద్యార్థులు ఇంటిపైకి రాళ్ళు రువ్వటం, ఆ పైన పోలీసులు కల్పించుకొని లాఠీచార్జి చేయటం జరిగింది. అటు పిమ్మట ఎటువంటి అల్లర్లు లేక వూరేగింపు సాగిపోయింది.

విద్యార్థులు "హిందీ భూతం" బొమ్మలతో పాటుగా, నినాదాలతో కూడిన అట్టలు పట్టుకొని వూరేగింపు జరిపారు. "జింగీ సెలాయ్ మ్మెదాన్" చేరి వారు అక్కడ బహిరంగసభ జరిపారు.

కాల పరిమితి లేకుండా విద్యార్థులు నమ్మి కొనసాగించటానికి తీర్మానం చేశారు.

అంతకు ముందు, రైల్వే స్టేషను, పోస్టాఫీసు, దక్షిణ భారత హిందీ ప్రచార సభల ప్రాంగణాలలో గల హిందీ పేరు బోర్డులపై తారు పూశారు. ఉత్తర హిందూస్థాన్ వారి దుకాణాల ముందు గల హిందీ బోర్డులకు ఇదేగతి పట్టింది.

భారత దేశపు అధికార భాషగా హిందీని ప్రవేశ పెట్టటాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయవలసిందిగా పాండిచ్చేరి మంత్రులను శాసన సభ్యులను కోరుతూ బహిరంగసభలో తీర్మానాలు చేశారు.

లోక్‌సభలోని పాండిచ్చేరి ప్రతినిధులు, అధికార భాషగా హిందీని ప్రవేశ పెట్టినందుకు నిరసనగా తమ స్థానాలకు రాజీనామా ఇవ్వాలని ఈ సభలో తీర్మానించారు. హిందీని అధికార భాషగా ప్రవేశ పెట్టినందు వలన పవిత్రమైన జాతీయ సమైక్యత నాశనమే అవుతుందనీ, మద్రాసు రాష్ట్రంలో పోలీసుల కాల్పుల వలన మరణించిన వారి కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలనీ తీర్మానాలు చేశారు.

నాణ్యం కాపాడుట లక్ష్యం

(1 వ పేజీ తరువాయి)

త్తితో పాటు ఎగుమతులను కూడ ఎక్కువగా సాధించాలని కార్పొరేషన్ కృషి చేస్తుందన్నారు.

ధాన్యంలో చెమ్మపోయేందుకు, బియ్యం రంగు తగ్గకుండా ఉండేందుకు నూతన కాకుండా ఉండేందుకు, రాళ్లను మట్టి పెళ్ళలను లేకుండా చేసేందుకు కావలసిన సాంకేతిక యంత్రాన్ని సాధించేందుకు, సరుకు చెడిపోకుండా ఆధునిక సాంకేతిక పరికాలు గల గిడ్డంగులు నిర్మించటానికి, ఆధునిక పద్ధతుల్లో రైసుమిల్లులు ఏర్పాటు చేసేందుకు కార్పొరేషన్ కృషి చేస్తుందని స్పష్టం చేసారు. అలా గిడ్డంగులు, మిల్లులు నిర్మించే వ్యక్తులకు సబ్సిడీ మూలంగా సంపూర్ణ ఆర్థిక సహాయం చేస్తుందని ప్రకటించారు.

చైనా, జపాన్, అమెరికా వంటి ఇతర ధాన్యం పండించే దేశాలలో కూడ మనం పడుతున్నటువంటి ఇబ్బందులు ఉత్పన్నమయే ఉంటాయి కదా! వారు ఆ సమస్యలు ఏ విధంగా పరిష్కరించుకున్నారో కూడ పరిశీలించాలని ఇప్పటికే తమ వద్దకు 6 గురు ప్రతినిధులు వచ్చారన్నారు.

శ్రీ పాయి మిల్లర్లకు రెండు పద్ధతులు సూచించారు. (1) మిల్లర్లు సరుకునంతా కార్పొరేషన్‌కే అమ్మాలి. ఇతరులకు అమ్మకూడదు. అంతే కాదు సకాలంలో నిర్ణయించిన ప్రకారం కార్పొరేషన్‌కు అంద చేయాలి. అలా అంద జేయక పోతే పెనాల్టీ విధింపబడుతుంది. అందుకు సిద్ధంగా ఉండాలి. మొత్తం అందజేయని సరుకు ఖరీదులో కొంత శాతం పెనాల్టీగా చెల్లించాలి.

(2) ధాన్యం అంతా కార్పొరేషన్ కొంటుంది. మీలో కొందరు కూడ కార్పొరేషన్ ఏజంట్లుగా ఉండవచ్చు. కొంత మంది మిల్లర్లతో కంట్రాక్టు పద్ధతిలో బియ్యంగా మార్చేందుకు కార్పొరేషన్ ఏర్పాటు చేసుకుంటుంది. అలా తయారు చేసిన బియ్యం కొంత కాలం మిల్లర్ల వద్దనే ఉంచితే ఆ సరుకు చెడిపోకుండా చూచుకొనే బాధ్యత అంతా కార్పొరేషన్‌దే.

ఈ రెండు పద్ధతులు ఏది మిల్లర్లకు అంగీకారంగా ఉంటే ఆ పద్ధతి అనుసరించగలం అని ప్రకటించారు.

మొదటి పద్ధతిలో మిల్లర్లు సరుకు కొనేందుకు కావలసిన ఆర్థిక సహాయం సంపూర్ణంగా కార్పొరేషన్ అంద చేయగలదన్నారు.

శ్రీ సి. నరసింహం ప్రసంగిస్తూ వచ్చే సీజన్ నుండి ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు రాష్ట్ర స్థాయిలోనే ఉంటాయి. గాని వ్యక్తులుగా నిర్వహించటానికి వీలుండదన్నారు. కార్పొరేషనే నిర్వహించ వలసి ఉంటుంది.

మిల్లర్లు తమంతట తామే బచ్చికంగా క్వాలిటీ ప్రమాణం నిలబెట్టటమే కాక ఉత్తమ స్థాయి సాధించటానికి సహకరించ వలయునని విజ్ఞప్తి చేశారు. తక్కువ రకపు సరుకును అమెరికా వంటి దేశాలలో వాడకం చేస్తారన్నారు. రాష్ట్రానికి చెడ్డ పేరు తెస్తుందని హెచ్చరించారు.

ఇతర రాష్ట్రాలు కార్పొరేషన్ ద్వారా అందే బియ్యం మంచి రకంగా ఉండాలని, కూడా నూకలు కలిసినవి ఉండకూడదని అంటున్నారని, నూకలు ఉండటం సహజం కాబట్టి వారిని ఏదో విధంగా సచ్చచెప్పి అంగీకరింప చేస్తానని అందువల్ల న్

ఖమ్మంజిల్లా వామపక్ష కమ్యూనిస్టుల దౌర్జన్యాలు

కొణిజర్ల మహాసభలో విమర్శలు: గట్టిచర్యలకు ప్రభుత్వానికి విజ్ఞప్తి

ఖమ్మం, జనవరి 31 : ఖమ్మంజిల్లా గ్రామాలలో వామపక్ష కమ్యూనిస్టులు సాగిస్తున్న చర్యలను ఖండిస్తూ, ఈ చైనా సంబంధమాంగ దళం పిల్ల ప్రభుత్వం చిత్త జాగరూకతతో వ్యవహరించాలని కోరుతూ కొణిజర్లలో జరిగిన ఖమ్మంజిల్లా పంచాయతీ రాజకీయ మహాసభలో తీర్మానాలు, హెచ్చరిక ప్రసంగాలు జరిగాయి.

కొణిజర్లలో సమితి అధ్యక్షుడు యస్. ఉపేంద్రయ్య గారి అధ్యక్షతన ప్రారంభమైన ఈ సభలో జిల్లాలోని అన్ని పంచాయితీలకు చెందిన కమిటీ సభ్యులు, అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు. వివిధ సమస్యలను క్షుణ్ణంగా చర్చించి ఇరవైకి పైగా తీర్మానాలు ఆమోదించారు. శ్రీ జలగం వెంగళరావుగారు (ఛేంబర్ ప్రెసిడెంటు) అక్కినేని నర్సయ్య (జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు) శ్రీ హీరాలాల్ మోరియా, శ్రీ కోట పున్నయ్య, శ్రీ కట్టుల శాంతయ్య, టి. లక్ష్మీకాంతమ్మ, శ్రీ ఆనంతరెడ్డి మొదలైన ప్రముఖులందరు చర్చలలో పాల్గొని ముఖ్యమైన సమస్యల పరిష్కార మార్గాలను గురించి ఉపన్యసించారు.

శ్రీ కోటపున్నయ్యగారు ముఖ్యమైన రాజకీయ తీర్మానము ప్రవేశపెడ్తూ ఖమ్మం జిల్లాలో వామపక్ష కమ్యూనిస్టులు సాగిస్తున్న దేశద్రోహకరమైన దౌర్జన్య చర్యల పట్ల ప్రభుత్వం కడు జాగరూకత వహించి దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు మనుగడకే ముప్పు తెచ్చి పెట్టగల ఈ పంచమాంగ దళం పైన అన్ని అవసర చర్యలు తీసుకొనవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. తీర్మానాన్ని బలపరుచు శ్రీ ఆక్కినేని నర్సయ్య, జలగం వెంగళరావు, హీరాలాల్ మోరియా గారలు ప్రసంగించారు.

ఆహార సమస్యా పరిష్కారం, పేటి వనరుల పెంపుదల, ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి, లంచగొండితనం నివారణ, ఇతర పంచాయితీ సమితులకు సంబంధించిన విద్యా సమస్యలు, రోడ్డు రవాణా, మైనర్ ఇరిగేషన్లను గురించి తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

అన్ని పంచాయితీలకు సంబంధించిన అధ్యక్షులు సమధికోత్సాహంతో చర్చలలో పాల్గొన్నారు

తరువాటి కార్యక్రమంలో పంచాయితీ కార్యక్రమాలపై చర్చ జరిగింది. వర్షాలు వచ్చిన అవేక ప్రళ్ళకు ఛేంబర్ ప్రెసిడెంటు జలగం వెంగళరావుగారు సవివరంగా సమాధానాలు నిచ్చారు. పంచాయితీ సభ్యుల సమస్యలను గురించి దేశ పునర్నిర్మాణంలో వారు నిర్వహించవలసిన మహత్తర మైన కార్యాలను గురించి వెంగళరావుగారు విపులంగా వివరించారు. ఈ నాటి కార్యక్రమాలన్నిటిలోనూ శ్రీ వెల్లంపల్లి రామచంద్రయ్య, శ్రీ పెండ్యాల సత్యనారాయణరావు, శ్రీ కొలిపాక కిషన్‌రావు, శ్రీ బనవారాయణ, శ్రీ సంపత్‌కుమార్, శ్రీ కాజా నాగభూషణం, శ్రీ బయ్యన వీరయ్య, శ్రీ సూర్యనారాయణ, శ్రీ తిప్పారెడ్డి గారలు పాల్గొన్నారు

శ్రీ హీరాలాల్ మోరియా (జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు) గారి వందన సమర్పణతో కార్యక్రమాలు సమాప్తమయ్యాయి.

చివరి రోజున సమితి అధ్యక్షులు యస్. ఉపేంద్రయ్యగారి అధ్యక్షతన గొప్ప బహిరంగ సభ జరిగింది సభకు ముందు సభ్యులను, అధ్యక్షులను, నాయకులను ఊరేగింపుతో వేదిక వద్దకు తీసుకొని వచ్చారు. సభకు సుమారు పదివేల మంది ప్రజలు హాజరయ్యారు మహాసభను ప్రారంభిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అక్కినేని నర్సయ్యగారు గ్రామీణ ప్రాంతాలలో కమ్యూనిస్టులు సాగిస్తున్న దౌర్జన్య చర్యలను గురించి వివరించారు. ప్రస్తుత రాజకీయ, సాంఘిక సమస్యలను సోదాహరణంగా వివరిస్తూ దేశ పునర్నిర్మాణ కృషిలో ద్విగుణీకృతోత్సాహంతో ధైర్యంగా, ముందుగా సాగటమే నాటి పరిష్కారానికి సరయిన మార్గమని అన్నారు.

అటు తరువాత శ్రీ వెంగళరావుగారు కమ్యూనిస్టులు ఆది నుండి దేశ ద్రోహకర చర్యలలో అగ్రగాములేనని, మిత్రదేశంగా ఉండిన చైనా నమ్మించి ద్రోహం చేయడంతో వీళ్ళ కుటిల దుర్మార్గాలకు చక్కని ఆసరా అభించడమే గాక ఇప్పుడు వీళ్ళు సాగించే పరమమాంగ దళ కార్యక్రమాన్నిటికీ చైనా సహాయ సహకారాలు అన్ని విధాలా లభిస్తున్నాయని, ఇటువంటి చర్యల వల్ల ప్రభుత్వం నిత్యం అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ జాతికే విద్రోహకరంగా పరిణమించినదనడానికి కలకత్తాలో వాళ్ళు ఆమోదించిన తీర్మానం ఒక ఉదాహరణ అని, ఇక వారి కుతంత్రాలను, కుటిల నీతిని ఏ మాత్రం లక్ష్యం చేయుతగదని శ్రీ కోట పున్నయ్య, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ శ్రీ ఉపేంద్రయ్య, శ్రీ శాంతయ్యగారలు హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే ఆ పార్టీని నిషేధించాలని కోరారు. ఖాజాకరీ మొహమ్మద్ ఘస్మాయిల్, బనవారాయణ గారలు కూడా మాట్లాడారు.

అనంతరెడ్డి (జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి) గారు ఖమ్మం పరిసరాలలో కమ్యూనిస్టులు సాగిస్తున్న విచ్ఛిన్నకర చర్యలు, గృహదహనాలు, దోపిడీల వగైరాలు అన్ని విధాల ఎదుర్కొని దేశ శాంతి స్వాతంత్ర్యాలను కాపాడవలసిందిగా ప్రజాబాహుళ్యాన్ని కోరారు.

కార్యదర్శి బనవారాయణ వందన సమర్పణతో సభ ముగిసింది.

కమ్యూనిస్టుల దేశద్రోహ చర్యలు

ఆదినుంచి తాను హెచ్చరిస్తున్నట్టు శ్రీ రంగా వివరణ

ఒంగోలు, ఫిబ్రవరి 2: ఒంగోలుతాలూకా స్వతంత్ర పార్టీ ప్రథమ మహాసభ నిమిత్తం శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి అధ్యక్షతన జరిగింది. అయ్యిన సంఘ అధ్యక్షుడు శ్రీ వాగిచెర్ల వెంకయ్యగారు అందరికీ స్వాగతం చెప్పారు.

శ్రీ ఎన్. జి. రంగా ఈ సభలో ప్రసంగిస్తూ ఆంధ్ర ప్రదేశ్‌లో స్వతంత్ర పార్టీ పురోగతిని మెచ్చుకున్నారు. కమ్యూనిస్టుల దేశద్రోహ ధోరణిని గురించి తాను చెప్పిన మాటలను కాంగ్రెసు ప్రభుత్వాలు పెడచెవిని పెట్టి, దూరదృష్టి లేని విధానాలను అనుసరించి దేశానికి కష్టనష్టాలు తెచ్చిపెట్టినవని విమర్శించారు. స్వతంత్రపార్టీ ఒక్కటే పేదల, మధ్య తరగతుల శ్రేయస్సుకు తోడ్పడుతూవుందన్నారు.

శ్రీయుతులు పి. రామచంద్రారెడ్డి, మంచెర్ల వెంకటేశ్వర్లు, డి. నరసింహం, ఎన్. వీరారావు, మామిళ్లపల్లి కోటేశ్వరరావు ప్రభృతులు కూడా ప్రసంగించారు. ఆఖ్యసంఘం కార్యదర్శి శ్రీ వీరిపల్లి వెంకటేశ్వర్లు అధి వందనాలు చెప్పారు. ముందుగా కార్యకర్తల సమావేశంకూడా జరిగింది.

పార్వతీపురం స్వతంత్రపార్టీ కార్యవర్గం

పార్వతీపురం, ఫిబ్రవరి 2: పార్వతీపురం నియోజకవర్గం స్వతంత్ర పార్టీ అధ్యక్షులుగా శ్రీ అయ్యగారి జగన్నాథరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీపంగిడిండు పాపన్నగార్లను ఎన్నుకున్నారు. పట్టణ స్వతంత్ర పార్టీ అధ్యక్షులుగా శ్రీమూర్కొండ చిన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ రాజమహంతి వెంకటేశ్వరరావు గార్లను ఎన్నుకున్నారు. శ్రీ గొట్టి అచ్చన్నగారి అధ్యక్షతన ఈ ఎన్నికలు జరిగాయి. బహిరంగ సభకూడా జరిగింది.

ఘంటాలు (టిబెట్ 50 లక్షల పౌవులు, 5 లక్షల పౌవుల బుణాలిచ్చేందుకు ఒప్పందాలు కుదిరాయి. ఆ ఒప్పందాలపై భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి శ్రీ పి. గోవిందన్‌నాయర్, బ్రిటిష్ హైకమిషనర్, పర్‌సిల్ గోర్‌బూత్ సంతకాలు చేస్తున్నప్పటి చిత్రం

సస్యలంకరేవు అభివృద్ధి

బాపట్ల పౌరుల అభ్యర్థన

బాపట్ల, ఫిబ్రవరి 3 : సూర్యలంకరేవు అభివృద్ధిని గురించి వివరించడానికిగాను కేంద్ర ప్రభుత్వంపక్షాన ఒక ప్రతినిధివర్గాన్ని సంపాలని బాపట్ల రేవు అభివృద్ధి సంఘంవారు నిర్ణయించారు.

శ్రీయుతులు ఎన్. ఎన్. జన్నాదస్వామి నాయుడు అధ్యక్షతను సమావేశమై శ్రీ మల్లాది వెంకటరామమూర్తిని అధ్యక్షులుగను, శ్రీయుతులు కోన ప్రభాకరరావు, గెల్లి సిద్ధయ్యగార్లను కార్యదర్శులుగను, వలుగురు ఉపాధ్యక్షులను, పదిమంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేంద్రానికి పంపే ప్రతినిధివర్గంలో ఈ సంఘం అధ్యక్ష, కార్యదర్శులను, బాపట్ల సమితి అగ్రాసనాధిపతి శ్రీ మట్టుకూరి నారాయణరావు, శ్రీ యడవల్లి పురుషోత్తం గార్లను పంపాలని నిర్ణయించారు.

శ్రీయుతులు దేశిరాజు పార్వతీశరావు, ప్రభాకరరావు ప్రభృతులు 1889 నుంచి సూర్యలంకరేవు చరిత్రను వివరించి, దీని పునర్నిర్మాణంవల్ల కలిగే వినతులను వివరించారు. ఈనెల ఆఖరులోగా ఈ రేవు తనిఖీకి కేంద్ర, రాష్ట్ర అధికారులు రాగలరని తెలుస్తున్నది.

"ఆర్థిక విధానాలలో మార్పులు అవసరం"

సామాన్య మానవుని శ్రేయోభివృద్ధిపట్ల అధికశ్రద్ధ చూపాలని డాక్టర్ రావు సూచన

బరా ఎస్, ఫిబ్రవరి 3

అభివృద్ధి ప్రణాళికలో మానవాళి శ్రేయోభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఎక్కువ శ్రద్ధ చూపడానికి వీలుగా దేశ ఆర్థిక విధానాలను పునఃపరిశీలించవలసి వున్నదని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నేడు సూచించారు

ఇక్కడ బర్డ్వాన్ యూనివర్శిటీలో స్నాతకోపన్యాసమిస్తూ డాక్టర్ రావు ఇలా అన్నారు: "మన ప్రణాళికలు, విధానాలు అశేష మానవాళి శ్రేయోభివృద్ధికి తోడ్పడితేనేగాని దారిద్ర్య నిర్మూలన పరిష్కారానికిగాని, అభివృద్ధి కార్యక్రమంలో ప్రజలు పాల్గొనడానికి అనువైన వాతావరణం వృద్ధిపరచేయడానికి గాని వీలుపడదు."

మన ఆర్థిక ప్రణాళిక హెచ్చుతరగతుల వారికి ఎక్కువ ప్రయోజనాలు సిద్ధింపచేస్తూ, అదేసమయంలో సామాన్య ప్రజానీకానికి ప్రణాళికలో ప్రముఖపాత్ర నివ్వడానికి మారుగా వాటాదారులుగా, సమాపేక్షకులుగా మాత్రమే వుంచినదని తాను అభిప్రాయపడుతున్నానని ఆయన అన్నారు.

గత 14 సంవత్సరాలనుంచి భారత్ ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థను నిర్వహిస్తూ ఆర్థికరంగంలో గణనీయమైన పురోగతి సాధించినదని ఆయన చెప్పారు.

విద్యారంగం బాగా విస్తరించినదని, విశ్వవిద్యాలయాల గ్రాడ్యుయేట్లు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, డాక్టర్లు, తయారుచేయడంలో ప్రపంచ దేశాల మధ్య ఉన్నతస్థానాన్ని మనదేశం పొందినదని డాక్టర్ రావు చెప్పారు.

"అయినా ఇప్పటి స్వరూపంలో ఏదో లోటు వున్నది. మనదేశ స్వాతంత్ర్య పరిరక్షణకు పోరాటం జరిగినపుడు వున్న ఉత్సాహం, పట్టుదల ఇప్పుడు లోపించినవి.

సమైక్య ప్రయోజనాన్ని గురించి మనం ఆలోచిస్తున్నట్టు కనపడడంలేదు. వ్యక్తిగత, స్వప్రయోజనాలు మన కృషిపై ఆధిక్యతను చెలాయిస్తున్నవి. ప్రాంతీయతత్వం, భాషా తత్వం, కులతత్వం ముప్పుగానవి తలఎత్తుతున్నవి. సామాన్య ప్రజానీకం లోగడకంటె హెచ్చుతరగతివారికి దూరమవుతున్నట్టు కనపడుతున్నది" అన్నారు డాక్టర్ రావు.

మన ఆర్థిక ప్రణాళిక పునాదులను పునః పరిశీలించనిదే స్థిరత్వంతో ఆర్థికాభివృద్ధి, స్వేచ్ఛతో అభివృద్ధిని సాధించడం కష్టంగా తోస్తున్నదని ఆయన అన్నారు.

మానవ గౌరవాన్ని, సాంఘిక సమానత్వాన్ని వ్యక్తులు, ప్రజానీకం పొందేటట్టు మనం చూడాలి. వారికి మనం రాజకీయ సమానత్వం ఇచ్చిన విషయం సత్యమే. అయితే సాంఘిక, ఆర్థిక సమానత్వం పొందడానికి అవకాశాలు కల్పించనిదే స్వేచ్ఛావాతావరణంలో అభివృద్ధిని సాధించాలన్న మన కలలు విఫలమయ్యే ప్రమాదం కలదు" అన్నారు డాక్టర్ రావు.

భూసంస్కరణలు, పరిశ్రమల విద్యా కార్యక్రమాలు అమలు జరిగి కులతత్వం పోవాలని డాక్టర్ రావు కోరుతూ, ఆత్మపరీక్ష చేసుకోవి నిమ్నవర్గాలవట్ల మన విధానాన్ని పూర్తిగా మార్చుకోవడం అవసరమని ఆయన చెప్పారు.

కేరళ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు

117 పేర్ల ప్రకటన : శంకర్ ప్రభృతులకు స్థానం

ఎర్నాకులం, ఫిబ్రవరి 3— మార్చి 4 వ తేదీనుంచి కేరళ శాసన సభకు జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులుగా శ్రీయుతులు సి పి అబ్రహాం, అర్ శంకర్, అలెగ్జాండర్ పరంచితారా, శ్రీమతి ఎం కమలం ప్రభృతులు పోటీ చేయనున్నారు.

ఈసారి జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా రద్దుచేయబడిన శాసనసభ సభ్యులు 31 మంది, శంకర్ మంత్రివర్గంలోని నలుగురు మంత్రులు శ్రీయుతులు పాల్, కె. టి. అచ్యుతన్, కె. కున్హాంబు, ఎం. పి గోవిందన్‌నాయర్‌లు పోటీ చేయనున్నారు.

లోగడ శంకర్ మంత్రివర్గంలో సభ్యులుగా వున్న శ్రీయుతులు కె. ఎ. దామోదర మీనన్, పి. పి. ఉమర్‌ఖోయా, కె. పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ టి. వో. భావాలు ఈసారి పోటీ చేయడంలేదు.

117 మంది కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితాను ఎ. ఐ. సి. సి. కార్యదర్శి శ్రీ టి. మణ్యన్ నేడు విడుదల చేశారు.

ఇప్పుడు విడుదల చేసిన 117 మంది అభ్యర్థుల పేర్లను కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఆమోదించినదని, మరి 16 మంది అభ్యర్థుల పేర్లను కాంగ్రెస్ అధ్యక్షుడు ఆమోదించిన తర్వాత ఒకటి, రెండు రోజులలో ప్రకటించగలమని ఆయన చెప్పారు.

ఈ అభ్యర్థుల నిర్ణయం ఏకగ్రీవంగా జరిగిందని ఆయన చెబుతూ, కేరళలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన స్థానాలు తాము గెలుచుకొనగలమన్న ఆశాభావాన్ని శ్రీ మణ్యన్ వ్యక్తంచేశారు.

కాలికట్, ఫిబ్రవరి 3 : కాలికట్ నియోజక వర్గంనుంచి కేరళ అసెంబ్లీకి పోటీచేయడానికి అతివాద కమ్యూనిస్టు శ్రీ పి. సి. రాఘవన్ నేడు తన నామినేషన్ పత్రాలు కమిషనర్‌కు దాఖలుచేశారు.

నామినేషన్లు దాఖలు చేసిన ఇతర అభ్యర్థులు :

అతివాద కమ్యూనిస్టు శ్రీ పి. ఎం. సీతి కంటన్, మితవాద కమ్యూనిస్టు శ్రీ పి. కె. ప్రభాకరన్, ఇండిపెండెంట్ శ్రీ కె. బాలకృష్ణమీనన్, అతివాద కమ్యూనిస్టు శ్రీ సి. ఎల్. ఎక్కి, అతివాద కమ్యూనిస్టు శ్రీ ఎ. వి. అయ్యన్, ఇండిపెండెంట్ శ్రీ ఎం. ఎ. కోయిమెడ్డీ, ఇండిపెండెంట్ శ్రీ టి. ఆర్. జగతీశన్.

కొప్పూరు పురపాలక సంఘం ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 2 : పశ్చిమగోదావరి జిల్లాలోని కొప్పూరు, నందమూరు, వేములూరు గ్రామ పంచాయితీలతో ఈ 1 వ తేదీన కొప్పూరు పురపాలక సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

సస్యలంకరేవు అభివృద్ధి పథకం

2 లక్షల రుసుముల బర్మా బియ్యం భారత్‌చే కొనుగోలు

రంగూన్, ఫిబ్రవరి 3 : టన్ను 37 పౌవుల చొప్పున రెండు లక్షల టన్నుల బర్మా బియ్యం భారత్ కొనుగోలు చేసింది.

ఈ ఒప్పందంపై బర్మా వాణిజ్యశాఖ కార్యదర్శి కెప్టెన్ కర్నల్ థియన్‌యున్, భారత దౌత్యాధికారి శ్రీ ఎస్. ఇ. జోషి మధ్య నే డిక్కడ సంతకాలు జరిగినవి.

సంక్షిప్తగా జెట్ విమానాల ఉత్పత్తి

బ్రిటన్ ప్రధాని విల్సన్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 3 : దాయలు జరుపడంలో శిక్షణ ఇచ్చేందుకు ఉపయోగించే జెట్ విమానాన్ని సంక్షిప్తగా ఉత్పత్తిచేసే కార్యక్రమాన్ని చేపట్టే విషయమై ఫ్రాన్స్ తదితర, యూరప్ దేశాలతో బ్రిటన్ చర్చలు ప్రారంభించనున్నదని ప్రధాని హెరాల్డ్ విల్సన్ విన్న ఇక్కడ ప్రకటించారు.

అత్యధిక ధన వ్యయంతో కూడిన ఈతరాంటి కార్యక్రమాలను ఉమ్మడిగా చేపట్టడమే శ్రేయస్కరమని ఆయన అన్నారు.

విస్తరణ కార్యకర్తలపట్ల రైతులలో "హేళన"

ఆధునిక వ్యవసాయ రీతులు నచ్చ చెప్పలేని ఫలితమని ఆహారమంత్రి భావన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 : ఉత్తమ వ్యవసాయ పద్ధతుల విషయంలో విస్తరణ కార్యకర్తలు తమ ప్రభావాన్ని చూపలేకపోయినందువల్ల, వారంటే రైతులకు, "చిత్రవైపరీత్యం" కలదని, అందువల్ల ప్రస్తుతం తుంగాంగంలోని లోపాలేమిటో తెలుసుకొని, అవసరమైన మార్పులు చేయాలసిందని విస్తరణ శిక్షణ జాతీయ సంఘం తాలూకు వివరాలకు కేంద్ర ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం చేసు ఏజ్ఞప్తి చేశారు.

విస్తరణ కార్యకర్తలంటే రైతులకు అదోరకమైన నిరసన భావం ఏర్పడడంవల్ల, కార్యకర్తలు ప్రస్తుతం వారి విశ్వాసాన్ని చూరగొనడం సాధ్యంకాని విషయమని ఆయన అన్నారు.

విస్తరణ శిక్షణ జాతీయ సంఘం, విదేశ సహాయ కార్యక్రమానికి సంబంధించిన వివిధ కార్యక్రమాల అమలులో తోడ్పడుతున్న నిపుణుల తొలి సంయుక్త సమావేశానికి శ్రీ సుబ్రహ్మణ్యం యిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఆహారోత్పత్తిలో ఏ దేశం స్వయం సమృద్ధిని సాధించలేదని, కొంతకాలం పాటయినా దిగుమతులు తప్పనిసరి అయినప్పటికీ, గత సంవత్సరం కాలంగా మనం ఎదుర్కొంటున్న కీలకతరమైన ఆహార పరిస్థితి తృప్తికర వ్యవసాయోత్పత్తిని అధికంచేయవలసిన అవసరతను కలదని దేశం గుర్తించినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఆహారవిద్యార్థుల విషయమై దిగుమతులపై ఆధారపడడం ఎంతటి ప్రమాదకరమో అమెరికా నౌకాశ్రయాలలో ఇటీవల జరిగిన సమ్మెలవల్ల విదితమైనదని ఆయన చెప్పారు.

అధికోత్పత్తి నచివాలయ భవనాలలోకాక, దేశంలోని ఆరుకోట్లమంది రైతుల పొలాలలో జరగవలసి ఉందని, అధికారులు ఈ విషయాన్ని గుర్తించి రైతులను ఉత్పత్తి పెంపుదలకు ప్రోత్సహించాలని ఆయన అన్నారు.

విస్తరణ కార్యకర్తలకు రైతులకు సమ్మేళనం లేకపోవడానికి తగు శిక్షణ కార్యక్రమంలోపించడమేనని, ఈ లోపాన్ని నివారించడానికి నిపుణులు మార్గాలను అన్వేషించాలని ఆయన కోరారు.

దేశంలో వ్యవసాయ విస్తరణశాఖ పనిచేసే తీరును జాతీయసంఘం కేంద్రస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పరిశీలించాలని ఆయన సూచించారు.

విదేశీ నిపుణులను ఉద్దేశించి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ, వివిధ కార్యక్రమాల అమలులో వారు అందజేస్తున్న సహకారం ప్రశంసనీయమైనదని, అయితే వారి అనుభవాలను యథాతథంగా ఆమోదించక మన దేశ పరిస్థితులకు అనుగుణంగా ఉపయోగించుకొనాలని చెప్పారు.

భారతలోని అమెరికా సహాయ సంస్థ డైరెక్టర్ డాక్టర్ జాన్‌లూయిస్ మాట్లాడుతూ వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి ఎరువులు, నీటి సరఫరా, మేలి రకం విత్తనాలు ముఖ్యంగా అవసరమని, కార్యాచరణ కార్యక్రమంలేని పక్షంలో పత్యరితాలను సాధించడం కష్టమని అన్నారు.

భారత ప్రభుత్వం చేపట్టిన జాతీయ కార్యక్రమానికి సహాయపడడానికి అమెరికన్, తదితర విదేశీ సంస్థలు ఎంతో ఆతృతచెందుతున్నవని ఆయన చెప్పారు.

జాతీయ సంఘంలభ్యక్షుడుడాక్టర్ ఎం.ఎస్. రంధవా ప్రసంగిస్తూ, సాంప్రద వ్యవసాయ పథకం ప్రస్తుతం 148 జిల్లాలకు విస్తరించబడినదని, 1199 బ్లాకులకు కార్యక్రమం వర్తిస్తుందని తెలిపారు.

కార్యక్రమం అమలులో ఉన్న ప్రాంతాలలో సమర్థవంతమైన విస్తరణ శిక్షణ పథకాన్ని చేపట్టడానికి వ్యవసాయ విధానంలో విస్తృతాత్మక మార్పును తీసుకుని రావడానికి సంకల్పించడం జరిగినదని ఆయన అన్నారు.

వ్యవసాయ విస్తరణ శిక్షణ డైరెక్టర్ డాక్టర్ ఎస్.-ఆర్. బర్క మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాన్ని అమలు జరుపడంలో సహకరించడానికి జాతీయ సంఘం పది కార్యాచరణ సంఘాలను ఏర్పాటు చేసిందని చెప్పారు.

రాష్ట్ర స్థాయిలోను, జిల్లాస్థాయిలోను, సంఘాలను ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరామని ఆయన అన్నారు.

ప్రతి శుక్రవారం, రాబి పంటలకాలాలలోగా 28 వేల మంది విస్తరణ కార్యకర్తలను శిక్షణ ఇవ్వాలన్నదే తమ లక్ష్యమని ఆయన చెప్పారు.

సంక్షిప్తగా

కలకత్తా రేవులో సమ్మె సడలింపు

కలకత్తా, ఫిబ్రవరి 3: కలకత్తా రేవులో జనవరి 12 నుండి సమ్మె చేస్తున్న రేవు సహాయాధికారులు కొన్ని షరతులపై తమ సమ్మె విరమించగలమని ప్రకటించారు.

రేవు అధికారులు వీరిని ఉద్యోగంలోకి తీసుకుంటామని గత కారణాలు చూపణ జరిపి వారి తమకు కొన్ని హామీలు ఇస్తేనే తిరిగి తాము పనిలోకి ప్రవేశించగలమని వారు ప్రకటించారు.

కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజారామ్ పూర్ చేసిన విజ్ఞప్తిని గమనించి తమ ఉద్యోగుల సంఘం "సమ్మెకారణం పూర్తిగా రేవు అధ్యక్షుడే. మా ఉద్యోగుల సంఘానికి ఇందులో దాపరికం లేదు" అని పేర్కొన్నారు.

కలకత్తా రేవులో పని మామూలుగా సాగిపోతున్నదని రేవు అధికారి ఒకరు తెలియజేశారు.

భారత వాణిజ్య మరియు పరిశ్రమల సంఘం ఒక ప్రకటన ప్రకటనలో కలకత్తా రేవులో ఉన్న తీవ్ర పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్యలో పరిస్థితి మరింత రేవులో పీడల రాజకీయాలను తీవ్ర అంతరాయం కలుగుతుందని ప్రకటించారు.

మరమగ్గాల స్థాపనకు సంజీవయ్య విముఖత

చేనేత పనివారికి త్వరలోనే వేతన నిర్ణాయక సంఘ నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) గుంటూరు, ఫిబ్రవరి 3—

మరమగ్గాలను నెలకొల్పడంవల్ల చేనేత పనివారిలో నిరుద్యోగ సమస్య అధికం కాగలదని, అందువల్ల తాము మగ్గాల స్థాపనకు తాను విముఖుడనని కేంద్ర కార్మిక శాఖామంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఇక్కడ చెప్పారు.

ఆంధ్ర సహకార మిల్లు పిల్ల పిర్యాదారులు పిన్ని ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య పైవిధంగా అన్నారు. ఈ సభకు సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ చిట్టా పెదవెంకటస్వామి అధ్యక్షత వహించారు.

కేంద్ర మంత్రి మిల్లు పిర్యాదారుల సంఘం సమర్పించిన వినతి పత్రానికి సమాధానం ఇస్తూ ఇంకా ఇలా అన్నారు: "మిల్లులలోగాని, ఇతరత్రాగాని ఉన్న మరమగ్గాలపై సమానంగా పన్ను విధించాలన్న కోర్కె సమంజసమైనదే. ఎక్సైజ్ సుంకాల విధింపులో మిల్లులకు బదులు ఉండే మర మగ్గాలకు ఇచ్చిన రాయితీలను, చేనేతకు కేటాయించిన వివిధ రకాల వస్త్రాలను వెంటనే రద్దు చేయాలి. మిల్లుల, మర మగ్గాల పోటీకి చేనేత మగ్గాలను లక్ష్యంచడానికి ఈ చర్యలు తీసుకోవడం ముఖ్యం.

"ఇతర పారిశ్రామిక కార్మికులకు మాదిరిగా చేనేత పనివారికి సమంజసమైన కూలి రేట్లను నిర్ణయించే విషయాన్ని పరిశీలించేందుకు త్వరలోనే ఒక వేతన నిర్ణాయక సంఘాన్ని నేనియదలిచాను.

"గత సంవత్సరం అరు వేతన నిర్ణాయక సంఘాలను చేశాం. ఇందుకు కార్మికశాఖ ఎంతో సంతృప్తి చెందుతోంది. వివిధ తరగతులవారి విమిత్తం త్వరలోనే రెండు, లేదా మూడు వేతన నిర్ణాయక సంఘాలను చేయాలని అనుకున్నాం. వీటిలో చేనేత వారికి సంబంధించినది కూడా ఉంది."

అంతకు ముందు శ్రీయుతులు ప్రగడ కోటయ్య, కె. బనవరాజు, ఆర్. జగన్నాథరావు, ఇతర డైరెక్టర్లు, జనరల్ మేనేజర్ శ్రీ ఎన్. శ్రీనివాసులు వెంటరాగా శ్రీ సంజీవయ్య మిల్లు పని చేస్తున్న తీరును పరిశీలించారు. తూర్పు ఆసియా రాజ్యాలలో ప్రథమంగా సహకార నూలుమిల్లులను స్థాపించిన ఆంధ్ర చేనేతవారిని శ్రీ సంజీవయ్య అభినందించారు. శ్రీ కె. బనవరాజు వందన సమర్పణ చేశారు.

హైదరాబాద్-కాజీపేట మధ్య మరో రైలు

ఏప్రిల్ 1 నుంచి ఆరంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 2: హైదరాబాదు— కాజీపేటల మధ్య ఏప్రిల్1నుంచి అదనంగా రోజూ ఒక పాసింజరు రైలును నడుపుతారు.

హైదరాబాదు— న్యూఢిల్లీ మధ్య హైదరాబాదు— మద్రాసు మధ్య దేశంలోను 9 నుంచి నడుకుల వ్యాన్ సర్వీసును ప్రారంభించారు. పండ్లు, కూరలు రవాణాకు ముఖ్యంగా ద్రాక్ష పండ్ల ఎగుమతికి ఇది సహాయ పడుతుంది.

కేంద్ర రైల్వే జనరల్ మేనేజరు శ్రీ రతన్‌లాల్ ఈ సమాచారాన్ని బొరంగాబాద్‌లో జరిగిన రైల్వే సలహా మండలి సమావేశంలో వివరించారు.

పశ్చిమ పాకిస్తాన్ ఆర్థిక మంత్రి హత్యకు కుట్ర

షేక్ మసూద్ సాదిక్ ఆరోపణ

కరాచీ, ఫిబ్రవరి 3 : "ఫిరాయింపుదారులైన ప్రతిపక్షాలలో పాల్గొనే కొందరు" గత ఆదివారంనాడు తనపై జరిపిన దౌర్జన్యం తనను హత్య చేయడానికే నిర్దిష్ట పథకం ప్రకారం పన్నిన కుట్ర అని; పశ్చిమ పాకిస్తాన్ ఆర్థికమంత్రి షేక్‌మసూద్‌సాదిక్ నేడిక్కడ ఆరోపించారు.

వార్తాసంస్థ విలేకరి హత్యపట్ల విరసనగా లాహోర్‌లోని జర్నలిస్టులు పూర్తిగంపు జరుపుతుండగా వారిని కలుసుకోవడానికై వెళ్లిన తనను కొందరు చుట్టుముట్టారనీ, బెదిరించారనీ, ఎవరో ఇటుకను విసిరి వేయగా తన కారు వెనుక వైపు అద్దం పగిలి తన భుజం గీసుకొపోయిందనీ, అక్కడివారొకరు సకాలంలో హెచ్చరిక చేయగా తాను సరాసరి ఇంటికి వచ్చానని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల పూర్తిగంపులో "కిరాయి ప్రదర్శకులు" కొందరు ప్రవేశించి ఇట్టి దౌర్జన్యానికి పూనుకొన్నారని ఆయన అన్నారు.

ఉచితము! ఉచితము!!

తెల్ల మచ్చలు

మా ప్రఖ్యాతి వహించిన "అశోకా" ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగాపోగొట్టుటలో 1925 సం॥ నుండి ప్రఖ్యాతివహించి యున్నది. మూడురోజులు వాడినం

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ మాఘ శుద్ధ చవితి 1965 సం॥ ఫిబ్రవరి 5 శుక్రవారం శు॥ చవితి : రా 1-9; పూర్వాభాద్ర; ఉ. 9-55; వర్జ్యం : రా. 7-51 మొదలు 9-31 వరకు.

1965 సం॥ ఫిబ్రవరి 6 శనివారం శు॥ పంచమి: రా. 1-7; ఉత్తరా: వ: 10-46; వర్జ్యం : రా. 10-57 మొదలు 12-35 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకటేయని యెరుంగించి
పరవర యుత్రేమము తన మనంబునకిని రా
వొలకు వని పేయకునికి
పరాయణము కరుపు ధర్మవతులుల్లాన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ మాఘ శుద్ధ చవితి శుక్రవారం

రోడ్డు రవాణా

రోడ్డు రవాణా సంస్థ 1963-64 లో సాధించిన అభివృద్ధిపై నివేదికను ప్రకటించింది. అందులో చాలా ముఖ్యమైన విషయాలే ఉన్నాయి. కాని ఈ సంస్థ నిర్వహణలో ఉన్న లోపాలు ముఖ్యమైన బాటి ప్రస్తక్తి దీనిలో లేక పోవడం విచారకరం. రోడ్డు రవాణా సంస్థ బాగానే పని చేస్తున్నదనడానికి ఎవరికీ అభ్యంతరం ఉండదు. నివేదికలో ఇచ్చిన లెఖ్ఖలను బట్టే ఆ విషయం తెలుస్తున్నది. అయితే ప్రజలకు ఈ సంస్థ మూలంగా చేకూరవలసిన సౌకర్యాలన్నీ చేకూరుతున్నాయా అన్నది ప్రధానంగా ఆలోచించాలి. ఈ సంస్థ బస్సులను నడుపుతున్న మార్గాలలో ప్రైవేటు బస్సులు నడిపే పద్ధతి ఉంటే అంతకన్నా సౌకర్యంగా ఈ బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయగలుగుతున్నారా అన్నది ప్రధానమైన ప్రశ్న. ఇందుకు నివేదికలో సమాధానం కన్పించదు. జాతీయం చేసిన బస్సురూట్లలో పెద్ద లోపం ఉంది. దూర ప్రయాణాలకు ఉన్న సౌకర్యాలు దగ్గరి గమ్య స్థానాలకు సమకూర్చడం లేదు. ఒక రూట్‌లో ఒక ఊరి నుంచి ఇంకో ఊరికి పోవాలంటే చాలా కష్టం అవుతున్నది. ప్రజలు బస్సులు దొరకక పనులు చెడిగొట్టుకుని కూర్చోవలసి వస్తున్నది. ఇది సంస్థ నిర్వాహకులకు పెద్ద విషయంగా కన్పించకి పోవచ్చు. కాని అందువల్ల మొండికి పడే పనులను ఆరా తీస్తే ఇటువంటి అసౌకర్యంవల్ల తద్వారా రాష్ట్రానికి వాటిల్లే నష్టం ఎంతటిదో విశదమవుతుంది.

బస్సు రూట్లను రోడ్డు రవాణా సంస్థ తీసుకోవడంవల్ల అన్నీ చోట్ల జరిగినట్లు చెప్పుకోవడం కేవలం అతిశయోక్తి అవుతుంది అట్లాగే బస్సు మార్గాలను జాతీయం చేయడం సామ్యవాద వ్యవస్థ స్థాపన చేయడమేనన్న మాట కూడా అటువంటిదే. ఈ మాట అసలు సామ్యవాద వ్యవస్థ నిజ స్వరూపమేమిటో తెలియకపోవడమే. బస్సులను రోడ్డు రవాణా సంస్థ నిర్వహించినా, ప్రైవేటు యజమానులు నిర్వహించినా అందువల్ల ప్రజలకు అధిక సౌకర్యం కల్పించడమనేది ప్రధాన విషయం. అన్నట్లు రోడ్డు రవాణా సంస్థ పని యందు లోటువంటి సౌకర్యం గరిష్ఠ ప్రమాణంలో ప్రజలకు దక్కనీయకుండా తున్నదా అని ఆలోచిస్తే, ఒనగూడుతున్నదని చెప్పడానికి సంకోచించవలసి ఉన్నది. ఇందుకు రాష్ట్రరవాణా మంత్రి శ్రీ గురుమూర్తి మాటలే సాక్ష్యం. ఆయన ఇలా అన్నారు. "ఆంధ్రప్రదేశ్ లో నూటికి 25 వంతుల బస్సులు పనికిరాని స్థితిలో ఉన్నాయి ఎంత బాగుచేద్దామని ప్రయత్నించినా ఫలితం కన్పించడం లేదు. కర్మాగారాలలో బాగు చేయడానికి ఉన్న అవకాశాలు చాలవు. మద్రాసులో టి. వి. ఎస్. వారి బస్సులను చూచి గడియారాలు పరిదిద్దుకుంటూ రట" ఈమాటల అర్థం ఏమిటో స్పష్టంగా తెలుస్తూనే ఉంది. పరిస్థితి ఏ విధంగా ఉందో బోధపడుతూనే ఉంది. రోడ్డు రవాణా సంస్థ, ప్రభుత్వాల మధ్య సంబంధాలపై కూడా ఈసందర్భంలో ఒకటి రెండు మాటలు చెప్పవలసి ఉంది. ఈ వ్యవహారంపై రవాణా మంత్రి, ముఖ్యమంత్రి హైదరాబాదులో అఖిల భారత రోడ్డు రవాణా సంస్థ సమావేశంలో మాట్లాడారు. ఆ ఇరువురి మాటలలో రోడ్డు రవాణా సంస్థలోపాల ప్రస్తక్తిఉంది. ఇటు ప్రభుత్వం, అటు ఆర్. టి. సి.ల మధ్య పరస్పర సంప్రదింపులు జరగని పద్ధతి ఒకటి ఏర్పడినట్లు శ్రీ గురుమూర్తి అన్నారు ముఖ్యమంత్రి మాటలు ఇంత కన్నా కొంత కిటుపుగానే వున్నాయి. దీనిని బట్టి ఈ సంబంధాలలో అవ్యవస్థ ఏర్పడినట్లు విశదం అవుతున్నది. ప్రభుత్వం ఈ సంస్థచేసే అవక తవకలకు బాధ్యత పెట్టుకోవాలా అక్కరలేదా అన్న సమస్య వీరి మాటలను బట్టి ఉత్పన్నమవుతున్నది. దీనినిబట్టి ఈ సంస్థ నిర్వహణ ఎంత చక్కగా ఉన్నదో గ్రహించవచ్చు.

రాష్ట్రంలోని 20 జిల్లాలలోనూ 12 జిల్లాలలో బస్సులను జాతీయం చేయడం జరిగింది ఇప్పుడు మరికొన్ని జిల్లాలకు వర్తింప చేయాలని ఆలోచిస్తున్నారు. ఉన్న దానిని చక్కదిద్దుకోనకుండా ఇతర ప్రాంతాలకు కూడా ఈ అవ్యవస్థను తెచ్చి పెట్టడం ఏపాటి సబబో అర్థంకాదు. ముందు ఇప్పుడు జాతీయం చేసిన జిల్లాలలో ఈ సంస్థ బస్సులను సరిగా నిర్వహించగలిగితే అప్పుడు తక్కిన జిల్లాల సంగతి చూచుకోవచ్చు. అంతేగాకుండా రోడ్డు రవాణా సంస్థ, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అంతర్యుద్ధం కూడా జాతీయ కార్యక్రమం చిద్విలాసాలలో ఒకటి అని తేలిపోయింది. ఇప్పుడే ఇట్లా ఉంటే ముందు ముందు అన్ని జిల్లాలకు ఇది వ్యాపించి నప్పుడు ఇంకా తీవ్రం కాదని ఎక్కడి వుంది. ఇటువంటి పరిస్థితిలో ఇది ఏ విధంగా సానుకూల మవుతుంది. ప్రజలకు తగిన సౌకర్యాలు లభ్యమవుతాయా? నిర్వహిస్తే జాగ్రత్తగా నిర్వహించాలి, లేకపోతే విరమించాలి. రోడ్డు రవాణాను జాతీయంచేసి ప్రయాణ సౌకర్యాలను అవ్యవస్థ పాలు చేయడం మంచిదికాదు.

—:o:—

పార్లమెంటు హాలులో అంబేద్కర్ చిత్రపటం

నాగపూర్, ఫిబ్రవరి 3: పార్లమెంటు మధ్య హాలులో కీ. శే. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టడానికి ప్రధాని శ్రీ శాస్త్రి అంగీకరించారని భారత రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ గైక్వాడ్ నిన్న ఇక్కడ చెప్పారు.

హైదరాబాద్‌లో

ఔషధోత్పత్తి ఫ్యాక్టరీ: రష్యా తోడ్పాటు

ఆసియాలోకెల్లా పెద్దదైన పింతటికి మందుల ఫ్యాక్టరీ హైదరాబాదువద్ద కుక్కట్‌పల్లిలో రూపొందించబడుతోంది. అందులో మందులు తయారుచేసేందుకు అత్యంత మన్నికమైన రసాయనిక పింతకిక పద్ధతులు అవలంబించబడుతాయి. ఆ ఫ్యాక్టరీ నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. సోవియట్ ఆర్థిక, సాంకేతిక సహాయంతో ప్రస్తుతం భారతదేశంలో నిర్మింపబడుతూ, వివిధ నిర్మాణదశ లో వున్న దాదాపు 40 పథకాలలోను ఇది ఒకటి. అంతేగాక సోవియట్ సహాయంతో భారతీయ ఫార్మ్యాక్యూటికల్ పరిశ్రమలో నిర్మింపబడుతూన్న మూడు పథకాలలోనూ ఈ పింతటికి మందుల ఫ్యాక్టరీ ఒకటి. ఇది సాలుకి ఆరున్నర కోట్ల రూపాయల విలువగల మందులను ఉత్పత్తి చేస్తుంది. దీనితోపాటు, నిర్మింపబడుతున్న మిగతా రెండు పథకాలు ఇవి : రుషికేశ్‌లో యాంటీబయాటిక్ మందుల ఫ్యాక్టరీ, మద్రాసులో శస్త్ర పరికరాల ఫ్యాక్టరీలు, రుషికేశ్ మందుల ఫ్యాక్టరీకి 22 కోట్ల రూపాయల ఖర్చు అవుతుంది. అది సాలీనా 25 కోట్ల రూపాయల విలువగల యాంటీ బయాటిక్ మందులను తయారు చేస్తుంది. మద్రాసులోని శస్త్ర పరికరాల ఫ్యాక్టరీకి 3 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. అది సాలీనా 208 కోట్ల రూపాయల విలువగల శస్త్ర పరికరాలను తయారు చేస్తుంది.

1950 మే 29 న జెకి భారత, సోవియట్ దేశాల మధ్య ఒక దీర్ఘకాలిక రుణపు ఒడంబడిక చేసుకోబడింది. ఆ ఒడంబడిక ననుసరించి, ఆ ఫ్యాక్టరీల నిర్మాణానికి సోవియట్ యూనియన్ 9 కోట్ల 52 లక్షల రూపాయలు అప్పుగా ఇస్తుంది. ఆ డబ్బు సోవియట్ యూనియన్ మంచి యంత్రాలను దిగుమతి చేసుకోడానికి, ఆ ఫ్యాక్టరీల నిర్మాణంలోను, వాటిని నడపడంలోను పాంటే సోవియట్ సాంకేతిక సహాయం కోసమూ, భారతీయ సిబ్బందికి తర్ఫీదు ఇవ్వడం కోసమూ వినియోగింప బడుతుంది.

సోవియట్‌యూనియన్‌సహాయంతోనిర్మింపబడే ఈ పథకాల ప్రాముఖ్యతను గుర్తించడానికి ఒక విషయాన్ని తెలుసుకుంటే చాలు. అనతి కాలంలోనే అది 39 కోట్ల రూపాయల విలువగల మందులను, శస్త్ర పరికరాలను ఉత్పత్తి చేయ వారంభిస్తాయి. భారత దేశానికి విదేశ మారకంలో బోలెడంత సాదు చేస్తాయి.

హైదరాబాదులో నిర్మింపబడే పింతటికి మందుల ఫ్యాక్టరీ ఒక్కటే, బోలెడన్ని మందులను తయారు చేయడమే గాక, 2200 మంది పాంకేతిక నిపుణులకూ ఇంజనీర్లకూ ఉద్యోగాల లభించజేస్తుంది. ఈ ఫ్యాక్టరీ మొత్తం 4 లక్షల 40 వేల ఘనపు మీటర్ల స్థలాన్ని ఆక్రమిస్తుంది. అది 8 ప్రధాన భాగాలుగా విభజింపబడి నడిపేస్తుంది. మరమ్మతులు చేయడానికి ఒక వర్క్‌షాపు, కంప్రెసర్ పరికరాలు బాయిలర్ రిజర్వాయరు, రెఫ్రిజిరేటర్ విభాగం మొదలైనవి గాక, ఒక పరిశోధన లేబరేటరీ కూడా నిర్మింపబడ.తోంది.

పైన చెప్పిన యంత్రాలను బట్టి, భారత ఫార్మ్యాక్యూటికల్ పరిశ్రమకు ఈ పథకాలు ఎంత ప్రధానమైనవని తెలుసుకోవడం కష్టంకాదు. మందుల కోసం భారతదేశం విదేశ కంపెనీల పిద ఆధారపడుతూ ఉండటం అని కొరతగా ఉండటం, ధరలు పెరిగిపోవటం మొదలైన విషయాల దృష్ట్యా చూస్తే, సోవియట్ ఆర్థిక, సాంకేతిక సహాయంతో నిర్మింపబడే ఈ జాతీయ ఫార్మ్యాక్యూటికల్ పథకాలు పూర్తి అయిన తరువాత, దేశానికి ఎంతో లాభకరంగా ఉంటాయి.

ఈ హైదరాబాద్ ఫ్యాక్టరీలో తయారు చేయబడే మందులేమిటి ? అవి, దేశానికి ఏ విధంగా తోడ్పడతాయి ?

అక్కడి తయారయే మందులు ప్రధానంగా నల్ఫామందులు, క్షయ నివారణ కొఖధాలు, విటమిన్ బి కాంప్లెక్సు, బాధా నివారక కొఖధాలు, జ్వర నివారక కొఖధాలు ఆ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేసే నల్ఫాడిమైడైన్, నల్ఫాగ్వనిడైన్, నల్ఫా ఎసిటమైడ్ సోడియం, నల్ఫాసిక్ ఎసిడ్ మొదలైన ప్రామాణిక కొఖధాలు, జీవిత విరేచనాలు, నీళ్ళ విరేచనాలు, జలుబు గొంతుమంట మొదలైన అంటు వ్యాధులను నయం చేయడానికి బాగా ఉపయోగ పడతాయి. ఆ మందులు సాలుకి 510 టన్నుల కొఖధాన ఉత్పత్తి అవుతాయని అంచనాలు వేయబడుతోంది అని తాలూకరు దేశపు అవసరాలను తీరుస్తాయి. అవే గాక, దేశానికి కావలసిన ఇ. ఎస్. హెచ్. అనే క్షయ నివారణ కొఖధంలో అయిదవ వంతు మందు కూడ ఆ ఫ్యాక్టరీలో తయారవుతుంది. ప్రజల ఆరోగ్య రక్షణకు ఎంతో అవసరమైన విటమిన్‌లు మొట్ట మొదటిసారిగా భారత దేశంలో ఈ ఫ్యాక్టరీలోనే తయారవుతాయి. అని వేరే మారకంలో 90 లక్షల రూపాయలకు అదాచేస్తాయి. మొత్తంమీద ఈ "ఆరోగ్య కర్మాగారం" సాలీనా 850 టన్నుల పింతటికి మందులను ఉత్పత్తి చేస్తుంది. దాని సాధన మందుల ఫ్యాక్టరీలైన అజీకేశ్, మద్రాసు ఫ్యాక్టరీలో కలిపి సాలీనా 10 కోట్ల రూపాయలకు అదా చేస్తుంది. విభాగైన మందులను తయారు చేసి ఇస్తుంది. ఆ విధంగా ప్రజల మౌలిక మందులను ఉపయోగించకుండా సహాయపడుతుంది.

దేశంలోనే మందులను తయారు చేసే కొడవికి కావలసిన సాధన సామగ్రి, మనుష్యుల కొరతగా ఉన్నారనే వాదనలో నిరుత్సాహ పడకుండా భారత ప్రభుత్వం ఏవాడైతే సోవియట్ సహాయాన్ని అర్థించిందో ఆ నాటి మందుల తయారీలో స్వయం పోషకత్వానికి మార్గం ఏర్పడింది. ఈ స్వయం పోషకత్వ మనేది ఆధునిక దేశానికి అత్యవసరమైన విషయం. సహాయం చేయడానికి సోవియట్ యూనియన్ వెంటనే అంగీకరించింది. 1956లో భారతదేశాన్ని సందర్శించి సోవియట్ నిపుణులు తమ నివేదికను సమర్పించారు. దాని ఫలితంగా ఈ మూడు ఫార్మ్యాక్యూటికల్ సంస్థలు ఆరంభింపబడ్డాయి.

హైదరాబాద్ ఫ్యాక్టరీకి కావలసిన సాధన సామగ్రిలో 10 శాతం అప్పుడే అందజేయబడింది. వాటిని నెంకొల్పేపని రెండు మూడు నెల్లో పూర్తి అవుతుంది. అది నిర్మింపబడే ప్రదేశమంతా పనిచేసే వారితో సహకారాలకి ఒక ఉత్సవమైన ఉదాహరణగా కళకళలాడుతూంది. ఆ ప్రదేశంలో కను ఉంటుందని అనడంలో సందేహం లేదు.

1963-64 లో ఆర్. టి. సి. నివేదిక:

రు 965 లక్షల రాబడి: 21 కోట్ల ప్రయాణీకులు

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ స్వయంగా ఒక సింగిల్ డెక్ బ్రెయిలరును కూపొందించింది. సెమి—ఆర్టిక్యులేటెడ్ డబల్—డెక్ బ్రెయిలరును కూడా ప్రవేశపెట్టింది. ఈ రెండవది ఇంతవరకు ప్రపంచంలో ఎక్కడాలేదు. 26 మంది కూర్చునే ఎయిర్-కండిషన్డ్ "అప్సర" విలాస యాత్రా బస్సును కూడా ప్రవేశపెట్టారు.

1963—64 లో సంస్థ రాబడి రు. 965 లక్షలు. ఇతర వివరాలు : ఇది రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థ లన్నిట్లోకి పెద్దది.జాతీయం చేయబడిన ప్రయాణీకుల రవాణాసంస్థలో అతి పురాతనమైనది.

ఇటీవల దానిఅభివృద్ధిగమనార్హమయినది.రోజూ ఆరులక్షమంది ప్రయాణీకులను రాష్ట్రం నలుమూలకు చేరవేస్తున్నది. మొత్తం రెండువేల బస్సులు దాదాపు 285 వేల కి. మీ. దూరం నడుస్తున్నవి. రోజూ ఒక క్రొత్త బస్సును చేరుస్తున్నారు. రోజుకు ఐదురుకి క్రొత్త గా ఉపాధి కల్పిస్తున్నారు.

ఈటాలాపై పన్ను క్రింద రోజుకు రు.45 వేలు చొప్పున ప్రభుత్వానికి నగదును చెల్లిస్తున్నారు. రోజుకు నగదు రాబడి రు. 276 వేలు. సంస్థ విస్తాటయిన ఆరేండ్లలో కృష్ణా పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాలలో బస్సులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. సుమారు 366 మార్గాలలో బస్సులు నడుస్తున్నవి.

మొదటిసారిగా విరుడు రాత్రివేళ ఎక్స్‌ప్రెస్ సర్వీసు ప్రవేశపెట్టబడింది. దీనికి ప్రయాణరత బాగా లభించింది. చాలాదూరం వుండగల మార్గాలలో బస్సులు నడపాలని సూచిస్తున్నారు. ఇప్పుడు 12 రాత్రి సర్వీసులు 79 ఎక్కువ దూరపు సర్వీసులు వున్నవి. మూడు జిల్లాల కేంద్రాలు మినహా తతిమా అన్నిటినీ రాజధానితో కలపడం ఆరంభించింది. 1963—64 లో దాదాపు617 లక్షల మైళ్లదూరం ఈ బస్సులు నడిచాయి; అనగా చంద్రమండలానికి 13 సార్లు వెళ్లి రావచ్చును. రోజుకు నగటున రు 75 వేలు సిబ్బందికి జీతాలు క్రింద చెల్లించబడింది. ఆరేండ్లలో పనివారి సంఖ్య 5 వేల నుంచి 13 వేలకు పెరిగింది. వీరందరికీ అనగా కుటుంబంలోని సభ్యులు సహా ఉచిత వైద్య సహాయం లభిస్తున్నది. నివాస సౌకర్యం కల్పించబడింది. విద్యార్థుల క్లబ్ వగైరా ఏర్పాటు చేయబడినవి.

1963—64లో మరూరు 21 కోట్ల మంది ఈ బస్సులలో ప్రయాణం చేశారు. ఒక్క రాజధానిలోనే రోజుకు నగటున రెండు లక్షల మంది ప్రయాణం చేయగలుగుతున్నారు. బస్సులు మార్గాలు పెంచడంతోపాటు ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పనపట్ల కూడా అగ్రశ్రద్ధ వహించబడుతున్నది. ముఖ్యమయిన ట్రాఫిక్ కేంద్రాలలో బస్సుల స్టేషన్లు నిర్మాణం అంచెలవారిగా సాగుతున్నది. సరుకు 10 నిర్మాణమైనాయి. మార్చిమధ్యంతో 150 ఆశ్రయ కేంద్రాలు నిర్మాణమైనాయి. అద్దాన్ను బుకింగ్ సౌకర్యాలు, దూర ప్రయాణాల వారికి త్రాగునీటి వసతులు కల్పించబడినవి. లోకలు నగటు రాబడి రు 276 వేలు పుంటు న్నవి.

—:o:—

రాజమండ్రికి జవహర్ జ్యోతి రాక

రాజమండ్రి, ఫిబ్రవరి 3 : జవహర్ జ్యోతి చేటి మధ్యాహ్నం 1 గంటకు ఈ పట్టణానికి అలంకరించిన జీపులో తీసుకు వచ్చారు. తూర్పుగోదావరిజిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మారిన సాంబశివరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పోతరాజు, ఉపాధ్యక్షుడు శ్రీ వాగిరెడ్డి, కార్యదర్శులు శ్రీ పబ్బాకివరావు, శ్రీ నాగన్న ప్రభృతులు జ్యోతికి స్వాగతం ఇచ్చారు. అనంతరం శ్రీ మట్టూరి సాయిబాబరావుతోనూ ప్రముఖులతో పుర ప్రధానవీధులలో పూలతేరు జరిగింది. (జ్ఞ. వి.)

కర్నూలు జిల్లా బస్సు మార్గాల జాతీయీకరణ

శ్రీ తెన్నేటి వ్యాఖ్య

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 4: బస్సుమార్గాల జాతీయీకరణ లాభసాటిగా ఉండి, ప్రభుత్వ ఆదాయం పెరగాలని , అయితే లాభసాటిగా ఉండే మార్గాలను జాతీయం చేసి, లాభసాటిగా ఉండని మార్గాలను ప్రైవేట్ వ్యాపారస్తులకు విడిచిపెట్టడం తగదనీ శాసన సభలోని సేనలో డెమొక్రాట్ల నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు.

రోడ్డు రవాణా సంస్థ కార్యకలాపాలను గూర్చి ఆ సంస్థ నూతన అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు చేసిన ఒక ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ తెన్నేటి ఈ సూచనను చేశారు.

శ్రీ వి. బి. రాజు "శత్రు సామర్థ్యాలను, భావాలను" (వశంపిస్తూ, జాతీయీకరణం లక్ష్యం "మాకు లాభం, మీకు నష్టం" అన్న రీతిగా ఉండవలదని ఆయన పేర్కొన్నారు.

"సుప్రీం కోర్టుతీర్పు మూలంగా జాతీయం చేయడానికి లోగడ విలువకాకర్చులు జిల్లా బస్సు మార్గాలను మళ్లీ జాతీయం చేయాలని రోడ్డు రవాణా సంస్థ సంకల్పించిందన్న ప్రకటనకు ఉన్నవాటిని కట్టుదిట్టం చేసుకుని, కొత్త వాటిని జాతీయం చేయాలన్న శ్రీ వి. బి. రాజు విధానంలో పొత్తు కుదరటం లేదు. జాతీయం చేయటంలో పెట్టుకున్నలక్ష్యం ఇంతవరకూ నెరవేరలేదన్న విషయం రవాణా సంస్థ అధ్యక్షులకుతెలుసు. దీనిని ముందు చక్కబరచుకొనటం అవసరం. మరొకసారి చేతులు కాల్చుకునే ముందు అన్ని విషయాలూ సమగ్రంగా పరిశీలించటం అరుగుతుందని అభిప్రాయపడ్డారు" అని కూడా శ్రీ విశ్వనాథం తమ ప్రకటనలో తెలియజేశారు.

—:o:—

వ్యాపారంలో నైతిక ప్రమాణాలు

తెలంగాణా ధాన్య వర్తక మహాసభ విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 2: కొన్ని నైతిక సమాధానాలు పాటించవలసిందిగా వర్తకులను ప్రోత్సహించే నిమిత్తం ఒక కేంద్ర విధాన సంస్థాన్ని ముఖ్యమైన వ్యాపార కేంద్రాలన్నిటిలోనూ దాని శాఖలను ఏర్పాటు చేయాలని గత నెల 31 వ తేదీన ఇక్కడ జరిగిన తెలంగాణా ఆహారధాన్యవర్తకుల, నియంత్రిత సమాజపానులు మహాసభ తీర్మానించింది.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. రామాచార్ ఈ కేంద్ర విధాన సంస్థకు అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

వ్యాపారంలో నైతిక ప్రమాణాలు పాటించవలసిందనీ, అనుమతించబడిన ధరలకంటే హెచ్చు ధరలకు సరుకు కొనుగోలు చేయవద్దనీ, ప్రభుత్వం నిర్ణయించిన వాటికంటే హెచ్చు ధరలకు విక్రయించవద్దనీ, వ్యాపారపరమైన ఆర్థిక వహించవలసిందనీ, సమాజానికి సేవ చేసే ఉద్దేశ్యంతోనూ, విక్రయంపైన సేవ రిచ్చుకునేందుకు వ్యాపారంలో నైతిక ప్రమాణాలు నిర్వహించనీ కేంద్ర విధాన సంఘం వ్యాపార సంఘాలకు, మిల్లర్లకు విజ్ఞప్తి చేసింది.

నాల్గవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి రైళ్ళు

కలకత్తా, ఫిబ్రవరి 3 : విద్యుచ్ఛక్తి రైలు మార్గాలు నిర్మించే కేంద్రమండలి, నాల్గవ ప్రణాళికా కాలంలో 7000 కి.మీ. పొడవుగల విద్యుచ్ఛక్తి రైలు మార్గాలను నిర్మించాలని నిశ్చయించింది.

ఈ విషయాన్ని యీ మండలి ప్రధానాధికారి శ్రీ పాక్. టి. అవాస్థే తెలియజేశారు. 1957 నుండి ఇంతవరకు 4761 కి. మీ. పొడవుగల విద్యుచ్ఛక్తి రైలుమార్గాలు నిర్మింపబడినాయనీ, యిందుకుగాను 100 కోట్ల రూపాయలు ఖర్చయిందనీ తెలియజేశారు.

మూడవ ప్రణాళికాంతానికి మొత్తం 8328 కి. మీ. పొడవుగల రైలుమార్గాలు నిర్మింపబడగలవని ఆయన పేర్కొన్నారు.

ఇటీవల దేశంలో తమ మండలి గావించిన పరిశోధనవలన విద్యుచ్ఛక్తి రైలుమార్గాలు పొదుపుకు ఉపకరిస్తాయని తెలిసినట్లు ఆయన విశదం చేశారు.

కలకత్తాలో కేంద్ర కార్యాలయంతల యీ మండలి పని ప్రారంభించి నేటితో 40 సం.లు పూర్తి అవుతుంది. దేశంలో మొట్టమొదటి విద్యుచ్ఛక్తి రైలు బొంబాయి లోని విక్టోరియా టెర్మినస్ మండి కుర్లాకు 1925 ఫిబ్రవరి 3 న బయలుదేరి వెళ్ళింది.

అమెరికా - చైనాలమధ్య రాజీకి కృషి నిష్ఫలం

జపాన్ ప్రధాని సాటో అభిప్రాయం

టోక్యో, ఫిబ్రవరి 3 : చైనా, అమెరికాలు తమ వివాదాన్ని పరిష్కరించుకోవటంలో తోడ్పడాలనే కాంక్ష జపాన్‌కు లేదని ప్రధాని సాటో నిన్న పునరుదాటించారు.

వార్సాలో జరిగినట్టుగా, అమెరికా చైనా రాయబారుల స్థాయి సమావేశాల వంటి వాటిని ఏర్పాటుచేసినందువల్ల కలిగే ప్రయోజనమేమీ ఉండబోదని ఆయన జపాన్ పార్లమెంటు సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

పెకింగ్ తన వైఖరిని చక్కదిద్దుకోవడమే సముచితం కాగలదనికూడా ఆయన అన్నారు.

డెహరాడూన్‌లో చైనా తుపాకి గుండ్ల కైవసం

డెహరాడూన్, ఫిబ్రవరి 3 : భారత సైనిక అకాడమీసమీపంలో ఇటీవల పోలీసులచే పట్టుబడిన 95 తుపాకి గుండ్లు చైనాలో తయారు కాబడినవని డెహరాడూన్ పోలీసు అధికారుల ధృవపర్చారు.

ఒక పొదలో డబ్బాలో ఈ తుపాకి గుండ్లు దొరికినవని పోలీసు సూపరింటెండెంటు ఒక వక్తిక ప్రకటనలో తెలియజేశారు.

భారత సైనిక దళానికి చెందిన 45 తుపాకి గుండ్లు మరొక పొదలో దొరికినవని ఆయన అన్నారు.

ఈ విషయంలో ఎవరినీ అరెసు చేయలేదు.

దర్యాప్తు కొనసాగుతోందని పోలీసు అధికారి తెలియజేశారు.

దినఫలం

5-2-1965 శుక్రవారం

[శక సం॥ 1886 మాఘ మాసం 16]

మేషం :

(అశ్వి, భర, కృ 1 పా)

ఈ దినం వృత్తి వ్యాపారాల్లో అనవసర మైన ప్రయాణాలకు గురికాగల సూచనలు ఉన్నాయి. రావలసిన డబ్బు సమయానికి అందక పోవడం వలన మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. భరణీ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం :

(కృ 2, 3, 4 పా, రోహి, మృ 1, 2 పా)

వృత్తిలో మీరు ఇదివరకు ప్రారంభించిన వ్యవహారాలను ఈ దినం పూర్తి చేయగలరు. పొహనముతో కూడిన వ్యవహారాలు కూడా లాభిస్తాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రోహిణీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం :

(మృ 3, 4 పా, ఆర్ద్ర, పున 1,2,3, పా)

వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడే టట్లు కన్పిస్తాయి గాని మీ చాక చక్యం వలన వాటిని అధిగమించ గలరు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లోంగి పోవడం వలన పశ్చాత్తాప పడవలసి వస్తుంది. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

కర్కాటకం :

(పున 4 పా, పుష్య, ఆశ్లేష)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్య క్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరిపోతాయి. అధికారుల వలన జరగవలసిన పనులు సులువుగా నెరవేరతాయి. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది.పుష్యమీ నక్షత్ర జాతకులకు మాత్రం అంత అనుకూలంగా ఉండదు.

సింహం :

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఈ దినం అన్ని వ్యవహారాల్లోను చాలా జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉంటుంది. వ్యాపారంలో సాటివారితో మాట పట్టింపులు రావచ్చును. డబ్బు ఇచ్చి పుచ్చుకోవడాల్లో చికాకులు వస్తాయి. పుబ్బా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

ఈ దినం విస్తటికంటే అనుకూలంగా ఉంటుంది. గాని విశేషమైన ప్రయోజనాన్ని ఆశించడానికి అవకాశం లేదు. ఉద్యోగంలో ఇతరుల పారబాట్లకు కూడా మీరే బాధ్యత వహించవలసి ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. ఉత్తరానక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

తుల :

(చిత్త 3,4 పా, స్వాతి, విశా 1, 2, 3 పా)

వృత్తి వ్యాపారాల్లో ప్రయాసకు తగిన ప్రయోజనం లభించదు. వ్యాపారంలో కొంత మంది వ్యక్తులు మీకు ఆశ చూపించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. పొహనముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం మంచిది కాదు. స్వాతి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం :

(విశాఖ 4 పా, అనూ, జ్యే)

వ్యాపారంలో ఉత్సాహకరమైన సంఘటనలు జరుగుతాయి. వృత్తిలో ముందుండు లాభించగల పరిచయాలు లభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. అనూరాధా నక్షత్ర జాతకులకు మాత్రం అంత బాగా ఉండదు.

ధనుస్సు :

(మూల, పూర్వ, ఉత్త 1 పా)

వృత్తి వ్యాపారాల్లో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభిస్తాయి. వృత్తిలో సాటివారి పోటీని యెదుర్కొని అభివృద్ధిని సాధించగలరు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. నటీనటులకు వైద్యులకు మంచి సమయం. పూర్వాషాఢ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం :

(ఉత్త 2,3,4 పా, శ్రవ, ధని 1,2 పా)

ఆదాయం మాట యెలాగఉన్నా వ్యాపారం, గౌరవ ప్రాపాల్యాలు బాగా ఉంటాయి మీకు ఇష్టంలేక పోయినా ఇతరుల వ్యవహారాల్లో జోక్యం చేసికొన వలసి వస్తుంది ప్రయాణాలు కొంచెం శ్రమ మీద లభిస్తాయి ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారి కంటే బాగా ఉంట

సాంకేతిక విద్యాపట్ల కాశ్మీర్ సమస్య

పరిశ్రమల చిన్నచూపు

ప్రభుత్వానికి తగిన సహకారాన్ని అందజేయడం లేదని శ్రీ చాగ్లా విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

పరిశోధనలలోను, సాంకేతిక విద్యాభివృద్ధి విషయంలోను పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వంతో సహకరించాలని కేంద్ర విద్యా శాఖా మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు విజ్ఞప్తి చేశారు.

పరిశ్రమలకు కావలసిన రక్షణ, పూర్తి గుత్తవ్యాపార పరిస్థితులు దేశంలో వున్నప్పటికి సాంకేతిక నిపుణులను తయారు చేయడంలో (సాంకేతిక విద్యా రంగంలో, పరిశ్రమలవారు తగిన విధంగాసహకరించడంలేదని ఆయన పేర్కొన్నారు.

పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వంతో సహకరించడంవల్లఅటు దేశఆర్థిక వ్యవస్థకు, ఇటు పరిశ్రమలకు లాభం చేకూరగలదని ఆయన చెప్పారు.

అఖిల భారత సాంకేతిక విద్యామండలి 17 వ సమావేశంలో శ్రీ చాగ్లా ప్రసంగిస్తూ సాంకేతిక విద్యా రంగంలో విస్తరణ దానికదే జరిగిపోతున్నదని, దానిని నిరోధించలేమని అన్నారు.

ప్రస్తుతం మనం నాణ్యతకు, వున్న దానిని కట్టుదిట్టం చేసుకునేందుకు ఎక్కువ ప్రాముఖ్యాన్ని యివ్వాలని ఆయన చెప్పారు.

సాంకేతిక నిపుణులు చేయగల ఉద్యోగాలను విద్యార్థికులైన ఇంజనీర్లు చేస్తున్నారని, తద్వారా ఆ ఇంజనీర్ల ప్రతిభ ఎంతో వృథా అవుతున్నదని ఆయన అన్నారు.

అందువల్ల మధ్య స్థాయి సాంకేతిజ్ఞులకు శిక్షణకు ఇప్పటినుంచి అధిక ప్రాధాన్యాన్ని ఇవ్వాలని ఆయన సూచించారు.

సాంకేతిక సంస్థలలో పరికరాల ఆవశ్యకతను గురించి ఆయన ప్రస్తావిస్తూ, విదేశీ మారక ద్రవ్యం పరిస్థితి దుర్భరంగా వున్న ఈ తరుణంలో 'మన సొంత వనరులను" విస్మరించి విదేశీ సహాయంపై ఆధారపడడం తగదని హెచ్చరించారు

మన కాళ్లపై మనం నిలబడగలిగేటట్లు చూడాలని ఆయన చెప్పారు.

పరికరాల నమూనాలను రూపొందించి, ఉత్పత్తి చేసే కొన్ని సంస్థలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు శ్రీ చాగ్లా తన హర్షం వెలిబుచ్చారు. (ఈ ప్రతిపాదన మండలి పరిశీలనలో వున్నది.)

ఇంజనీరింగ్, టెక్నాలజీ, వ్యూమానిటీస్‌లలో పోస్టు గ్రాడ్యుయేట్ సంస్థలను పటిష్టంచేయవలసిన అవసరం వున్నదని, వీటిని ఉపాధ్యాయులకు శిక్షణ సంస్థలుగా రూపొందించాలని ఆయన అన్నారు

పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో తగిన అర్హతగల వారిని చేర్చుకొనాలని, డాక్టరేట్‌లను ప్రదానం చేయడంలో సంస్థలు "అతి ఉదారత్వాన్ని" చూపరాదని ఆయన చెప్పారు.

పాలిటెక్నిక్ ఉపాధ్యాయులకు శిక్షణ సంస్థలు

పాలిటెక్నిక్స్‌లోని ఉపాధ్యాయులకు శిక్షణ నివ్వడానికి త్వరలోనే నాలుగు ప్రాంతీయ సంస్థలను నెలకొల్పుతున్నట్లు ఆయన ప్రకటించారు

విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కూడా శిక్షణ నివ్వడానికి కరస్పాండెన్సు కోర్సులను ప్రారంభించాలని, సెకండరీ దశలో కోర్సులలో సైన్సు విద్యం వుండాలని, చిన్న తరహా సాంకేతిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని శ్రీ చాగ్లా సూచించారు

సాంకేతిక సంస్థలను ఏదో "దర్జా" కోసం ఏర్పాటు చేయడం తగదని తగిన సిబ్బంది వున్నప్పుడే పారిశ్రామిక ఇంజనీరింగ్ కోర్సులు మొదలైన వాటిని ప్రవేశపెట్టాలని ఆయన చెప్పారు.

మూడవ ప్రణాళికలోని సాంకేతిక విద్య లక్ష్యాలను ఆయన వివరించారు.

జాదవ్‌పూర్ యూనివర్శిటీ డెక్లర్ డాక్టర్ టి. పేన్ ప్రసంగిస్తూ ఇంజనీరింగ్ కళాశాలలో బోధన భాషగా ఇంగ్లీషు వుండాలని మండలి స్పష్టంగా పేర్కొనాలని కోరారు.

మద్రాసు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ ప్రసంగిస్తూ విద్యార్థులకు సెలవులలో పారిశ్రామిక సంస్థలలో శిక్షణ సౌకర్యాలను కలుగజేయాలని చెప్పారు.

అటవీ నిబంధనల అతిక్రమణల ఆరా

మెదక్ విభాగం సిబ్బందికి బహుమతులు

హైదరాబాదు, ఫిబ్రవరి 1: అటవీ నిబంధనల అతిక్రమణలను ఆరా తీయటంలో ప్రముఖమైన సేవ చేసినందుకు మెదక్ అటవీ విభాగం సిబ్బందికి ఆ విభాగం అధికారి శ్రీ ఎన్. జయరామ్ రివల్లిక్ దినోత్సవ సందర్భంలో లొక్కి రూపంలో బహుమతులు వంచి పెట్టారు.

బహుమతులు పొందిన వారు: శ్రీయుతులు కె. బుచ్చిరామరెడ్డి (రేంజి ఆఫీసర్, నరసాపూర్) పి. శ్రీనివాసరావు (ఫారెస్టర్, ఇబ్రహీంబాద్), కె. రంగయ్య (ఎన్. డి. ఫారెస్టర్, నరసాపూర్), పి. కృష్ణారెడ్డి (ఎన్. డి. ఫారెస్టర్, నరసాపూర్), ఎం. ఎ. జబ్బార్ (ఎన్. డి. ఫారెస్టర్, నరసాపూర్), అహమ్మద్ ఆలీ (ఎన్. డి. ఫారెస్టు గార్డ్, నరసాపూర్) మహమ్మద్ అక్బర్, ఎఫ్. జి. కన్‌వరామ్, పి. రామమూర్తి (ఫారెస్టు గార్డ్, మెదక్), మహమ్మద్‌ముసీరుద్దీన్ (ఎన్. డి. ఎఫ్. జి., మెదక్).

కాశ్మీర్ సమస్య

న్యాయంగా చేయబోవాలని ఫ్రెంచి ప్రధాని వివరణ

పారిస్, ఫిబ్రవరి 4: కాశ్మీరు సమస్యను శాంతియుతంగానూ, రెండు పక్షాలకు న్యాయం కలిగే విధంగాను పరిష్కరించబడాలనే ఫ్రెంచి ప్రభుత్వం కోరుతున్నదని ఫ్రెంచి ప్రధాని శ్రీ జార్జి పాంపిడో నేడు ప్రకటించారు.

పాకిస్తాన్ వార్తాపత్రిక "డాన్" పారిస్ విలేకరితో జరిపిన గోష్ఠిలో పై విధంగా ప్రకటించారు. శుక్రవారం నుండి పాకిస్తాన్‌లో ఆయన మూడు రోజుల అధికార పర్యటన కొనసాగిస్తారు. తను పర్యటనలో పాక్ నాయకులతో అనేక విషయాలపై చర్చలు సాగిస్తామని, ముఖ్యంగా ఆసియాకు సంబంధించిన చర్చలు ఇందులో ప్రాముఖ్యం వహిస్తాయని ఆయన తెలియ చేశారు.

"కాశ్మీరు సమస్యనూ, సూయజ్ కాలువ తూర్పు ప్రాంతాలలో జరిగే మరణాయుధాల నిర్మాణాన్ని, వీరు ప్రెసిడెంటు అయూబ్‌తో చర్చిస్తారా?" అనే ప్రశ్నకు సమాధానంగా ఫ్రెంచి ప్రధాని "ఈ సమస్యలపై ఫీల్డ్ మార్షల్ అయూబ్‌ఖాన్ అభిప్రాయాలను నేను అతి శ్రద్ధగా తెలుసుకొంటాను. కాశ్మీరుకు సంబంధించినంతవరకు ఈ సమస్య శాంతియుతంగానూ, రెండు పక్షాలకు న్యాయం చేకూరే విధంగానూ పరిష్కరించబడాలనే మా అభిప్రాయం" అని అన్నారు.

"ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ అనుసరిస్తున్న పటిష్టమైన నూతన వైదేశిక విధానం తమకు బాగా నచ్చింది" ఈ గోష్ఠిలో ఫ్రెంచి ప్రధాని తెలియ జేశారు.

రాజఘాట్‌లో మహాత్ముని వర్ధంతి (జనవరి 30) నాడు రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్, ప్రధాని లాల్‌బహదూర్ ప్రభృతులు ప్రార్థనలు జరిపినప్పటి చిత్రం

పరిశ్రమల ప్రాముఖ్యతను బట్టి

భారత్‌కు జపాను ఆర్థిక సహాయం

పారిశ్రామిక బ్యాంకు అధ్యక్షుని ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 4:

అతి కాలంలోనే భారత దేశంలోని ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో జపాను ఆర్థిక సహాయం బాగా ఎక్కువ కాగలదని జపాను పారిశ్రామిక బ్యాంకు అధ్యక్షుడు శ్రీ నాకయామా తెలియజేశారు.

మన దేశంలో పర్యటిస్తున్న 16 మంది సభ్యులు గల జపాను ప్రతినిధి వర్గానికి శ్రీ నాకయామా నాయకుడు.

పి. టి. ఐ. విలేకరితో జరిపిన ఒక గోష్ఠిలో ఆయన ఈ విషయం తెలియజేస్తూ ప్రభుత్వ రంగం, ప్రయివేటు రంగాలలో నుండి ఆర్థిక సహాయాభివృద్ధికై అనేక అభ్యర్థనలు తమకు అందినవనీ చెప్పారు.

భారత దేశపు పారిశ్రామిక రంగంలో వేటికి ప్రాముఖ్యత యివ్వాలో తమ దేశానికి తెలియటం అవసరమనీ, యిందువలన సత్వరంగా పూర్తి అయ్యే ప్రాజెక్టులకు ముందుగా ఆర్థిక సహాయం చేయటంజరుగుతుందనీ ఆయన వివరించారు.

"ప్రతి రంగంలోనూ మేము సహకరించటానికి సిద్ధంగా వున్నాము. అయితే ప్రాముఖ్యత యివ్వబడే రంగాలకు సత్వర సహాయం చేయగలము. నాణ్యతను పెంపుచేయడంకోసరం సహాయాన్ని కూడ పెంచదలచాము" అని ఆయన ప్రకటించారు.

భారత దేశపు తృతీయ పంచవర్ష ప్రణాళికను గురించి ప్రస్తావించి ఆయన "ఆర్థికాభివృద్ధిలో మీ దేశం కొనసాగిస్తున్న కృషికి మేము ధన్యవాదాలు అర్పిస్తున్నాము. పెరుగుతున్న జనాభావలనూ, విదేశీ మారకం వలనూ, ధరలు పెరగటంచేతనూ యీ దేశంలో క్లిష్ట సమస్యలున్నాయి. దీనికి ఆర్థికాభివృద్ధి ఒక్కటేమార్గం. మా చేతనయినంత సహాయం మేము చేయగలము. మా సహాయాన్ని మీరు సక్రమంగా ఉపయోగిస్తేమా కెంతో సంతోషం వుంటుంది" అని ఆయన ప్రకటించారు.

భారత ప్రభుత్వంతోగాని పారిశ్రామిక వేత్తలతోగాని ఆర్థిక సహాయ రంగంలో ఒడంబడిక కుదుర్చుకొనటం తమ బృందం లక్ష్యం కాదని ఆయన అన్నారు. ఆగ్నేయాసియా దేశాలలో ఆర్థికాభివృద్ధి సమీక్షించుటయే తమ లక్ష్యమని, ఆయా దేశాలకు ఎంతెంత ఆర్థిక సహాయం చేయవలసివస్తుందో తమ ప్రభుత్వానికి సూచించటమే తమ పని అని ఆయన తెలియజేశారు.

మైసూరు ముఖ్యమంత్రికిఎన్.జి.ఓ.ల. మనీ ఆర్డర్లు

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

బెంగుళూరు, ఫిబ్రవరి 3— ప్రభుత్వం మంజూరు చేసినకరవుభత్యం పెరుగుతున్న జీవన వ్యయానికి ఎంత మాత్రం అనుగుణంగా లేదన్నకారణంగా మైసూరు రాష్ట్రంలోని వేలాది నాన్ గెజిటెడ్‌ఉద్యోగులుఆలవెన్సులమొత్తాన్ని ప్రభుత్వానికి వాపసు చేయడానికై నిన్న ముఖ్యమంత్రి పేర మనీ ఆర్డర్లు పంపారు.

ఈ మనీ ఆర్డర్లను ముఖ్యమంత్రి అంగీకరించనందువల్ల అవి త్రిప్పిసంపబడి పోస్టాఫీసులలో వేలాది రూపాయల మొత్తంపుండిపోయినట్టు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలసమయంలోతెలియజేయబడింది.

ఎన్. జి. ఓ. లకు ఎక్కువ సహాయం లభించేటట్టు చూడవలసిందిగా మైసూరు ప్రభుత్వం కోరిందని ఆర్థిక మంత్రి శ్రీ జెట్టి చెప్పారు.

మద్రాసు రాష్ట్రంలో అమలులో వున్న స్థాయికి మైసూరు గ్రాంటులు పెంచాలంటే ఏటా అదనంగా రెండు నుంచి మూడుకోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఆయన అన్నారు.

శాస్త్రి సూచన అణ్వస్త్ర వ్యాప్తికి దోహదమట

పాక్ విదేశాంగమంత్రి భుట్టో వింతవ్యాఖ్య

కరాచీ, ఫిబ్రవరి 4: అణ్వస్త్రాలు వివిధ దేశాలకు వ్యాప్తి చెందకుండా నిరోధించే నిమిత్తం, ఆ ఆయుధాలు కలిగి ఉన్న ఐదు రాజ్యాల వారు అంగీకారం కుదుర్చుకోవడం అత్యావశ్యకమని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో నేడిక్కడ ప్రకటించారు.

ఒక దేశం తన అణ్వస్త్రాలతో మరో దేశానికి రక్షణ కల్పించడ మనేది అణ్వస్త్ర వ్యాప్తికే దారితీయగలదని ఆయన అన్నారు.

అణ్వస్త్రాలు కలిగి ఉన్న రాజ్యాలలో కొన్ని మిగిలిన వాటి నుండి భారత దేశానికి రక్షణ కల్పించాలని ప్రధాని శ్రీ శాస్త్రి సూచించిన ప్రతిపాదనను తాము అందుచేతనే వ్యతిరేకిస్తున్నామని కూడా భుట్టో పేర్కొన్నారు.

(భుట్టో వర్ణిస్తున్న రీతిలో ఎట్టి ప్రతిపాదనలను ఎన్నడూ చేయలేదని ప్రధాని శ్రీ శాస్త్రి పెక్కు పర్యాయాలు ఇప్పటికే స్పష్టీకరించారు.)

ఈ ప్రతిపాదన పట్ల తాము తెలిపిన అభ్యంతరాలు, దానివల్ల కలిగే పరిణామాల గురించి తన వివరణలు మాస్కో, బాన్, లండన్, ఐక్యరాజ్యసమితి వర్గాల వారి చెవిన దూరక పోలేదని భుట్టో అన్నారు.

భారత దేశం విదేశాల అణ్వస్త్ర రక్షణను, స్వయంగా అణ్వస్త్రాలను తయారు చేసుకొనే వరకు తాత్కాలికంగా వినియోగించుకొంటుందని ఆయన ఆరోపించారు.

భారత దేశానికి రాజస్థాన్‌లోను, తదితర ప్రదేశాలలోను అణుశక్తి కేంద్రాలు ఉన్నాయనీ, అందుచేత అణ్వస్త్ర యుత రాజ్యంగా రూపొందగలదని భుట్టో అన్నారు.

కాశ్మీర్ సమస్య విషయంలో కొన్ని చర్యలను పాకిస్తాన్ యోచిస్తున్నదనీ ఆయన అన్నారు. యుద్ధ ప్రకటనగా దీనికి ఆయుధం చెప్పుకోరాదనీ ఆయన వివరించారు.

కాశ్మీర్ భారత దేశంలో అంతర్భాగమే ననే వాదనలోని "కపటత్వం" ఐక్యరాజ్య సమితికి విదితమే నని ఆయన అన్నారు.

ఓరిస్సా ముఖ్యమంత్రికి విద్యార్థుల విజ్ఞప్తి

తాము సమ్మె జరిపిన కాలాన్ని సెలవు రోజులుగా ప్రకటించాలని

పాట్నా, ఫిబ్రవరి 2—ఒరిస్సాముఖ్యమంత్రి శ్రీ బిజేన్ మిశ్రా ఇప్పు డాక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సెప్టెంబర్ 26 నుంచి నవంబర్ నెలాఖరువరకు తాము సమ్మె జరిపిన కాలాన్ని కొన్ని సెలవు రోజులుగా ప్రకటించవలసిందిగా కోరుతూ విద్యార్థి కార్యాచరణ సంఘంనుంచి తనకు టెలిగ్రాం వచ్చినదని చెప్పారు.

విద్యా నిబంధనల కింద విద్యార్థులకు కళాశాలలు, పాఠశాలలో హాజరు (అటెండెన్సు) సరిపోయి పబ్లిక్ పరీక్షలలో కూర్చునడానికి వీలుగా వారు ఈ విధంగా కోరారని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి ఈ విషయమై విద్యామంత్రితోను, విద్యార్థి నాయకులతోను చర్చిస్తున్నారు.

తోటి పని వారి గృహ నిర్మాణ పథకం క్రింద గృహ వసతులు కల్పించేందుకు ప్రభుత్వ నిధులనుంచి రు. 5000 ఋణం మంజూరు చేయవలసిందని తాడిపత్రి పురపాలక సంఘం కోరింది.

'మరో దశాబ్దంపాటు కాంగ్రెస్ అధికారంలో ఉండితీరాలి'

అది జాతీయ అవసరమని కాంగ్రెస్ కార్యకర్తల సభలో గోపాలరెడ్డి హెచ్చరిక

విజయవాడ, ఫిబ్రవరి 4: "5 వ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయిందాకా అనగా మరొక 11 సంవత్సరాల కాలం కాంగ్రెస్ రాజ్యపరిపాలన చేయటం జాతీయ అవసరం. అభివృద్ధి సుస్థిరమై దేశీయ, విదేశీయ విధానాలు సంప్రదమైన తరువాత మరొకపార్టీకి అవకాశం యిచ్చినా ఫరవాలేదు" అని డా. బెజవాడ గోపాలరెడ్డి యీ సాయంకాలం ఆంధ్రరత్న భవనంలోని భావన్నారాయణపోలులో కాంగ్రెసు కార్యకర్తల సభలో ఉద్ఘాటించారు.

డా. గోపాలరెడ్డి యీ సాయంకాలమే ఏలూరునుండి యిచ్చటకువచ్చి గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదువెళ్లారు.

కాంగ్రెసు కార్యకర్తల సభలో సిటీ కాంగ్రెసు కమిటి అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు స్వాగత వచనములు పలికారు. విజయవాడ సిటీ కాంగ్రెసు కమిటి ప్రత్యేక జిల్లా కాంగ్రెసుసంఘం హోదా అందుకున్నందుకు సంతోషం ప్రకటించి దానివల్ల కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘంకన్న విజయవాడ సిటీ కాంగ్రెసు కమిటి బాధ్యత పెరిగిందన్నారు. విజయవాడలో ఏమి జరుగుతుందో దాని ప్రభావం ఆంధ్రప్రదేశంలోని 20 జిల్లాల మీద ఉంటుందన్నారు. అంతేకాక విజయవాడ పత్రికల పట్టణం అయింది. దినపత్రికలన్నీ విశేషంగా ప్రచారం చేస్తాయన్నారు.

డా. గోపాలరెడ్డి తమ ప్రసంగంలో కాంగ్రెసు లింకు దేశాన్ని పరిపాలించాలనటం దేశంలో బలీయమైన మరోపార్టీ లేదనే కారణంచేత కాదన్నారు. పాకిస్తాన్, చైనా ప్రమాదాలు, ఆహార పరిస్థితులు దేశానికి క్లిష్టసమస్యలుగా పరిణమించాయనీ, అన్ని రాష్ట్రాలలోని ఒకేపార్టీ రాజ్యం పాలిస్తూంటే అప్పుడు ఆ ప్రభుత్వానికి ఒక ప్రతిష్ఠ, యితర దేశాల ప్రభుత్వాలు ఆ ప్రభుత్వాన్ని గౌరవించటం, ఆ ప్రభుత్వాన్ని చూస్తే భయపడటం జరుగుతుందని, లేకపోతే ఆ పార్టీ బలం వన్నగిలుతున్నదని అభిప్రాయం కలుగుతే ఆ ప్రభుత్వం చులకనైపోయి విదేశాలవారు ఖాతరుచేయ రన్నారు. చైనా దురాక్రమణ ప్రజలలోఉన్న దేశభక్తిని, చైతన్యాన్ని, త్యాగనిరతిని, వీరత్వాన్ని ప్రజ్వలింప చేసిందని అందువల్లకూడ చైనా వెనుకంజ వేసిం దన్నారు.

మొదటి పంచవర్ష ప్రణాళికకు 2000 కోట్ల రూపాయలు, ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు 4800 కోట్లు, మూడవ పంచవర్ష ప్రణాళికకు 11000 కోట్లు, వార్షిక పంచవర్ష ప్రణాళికకు 25000 కోట్ల దాకా ఖర్చుపెట్టుతున్నామని, అయిదవ పంచవర్ష ప్రణాళికకు దాదాపు 80000 కోట్లదాకా కావచ్చునని, అనగా అయిదు పంచవర్ష ప్రణాళికలకాలంలో దాదాపు 120000 కోట్ల రూపాయలు ఖర్చు కాగలవి యిప్పటికి 14 సంవత్సరాలు గడిచిందని, మరో 11 సంవత్సరాలలో దేశంలో ప్రతి గ్రామంలోను ప్రత్యక్షంగా అభివృద్ధి కనబడగల దన్నారు.

ప్రజాపరిపాలన 5 అంచలుగా ఉన్నదని, గ్రామపంచాయతి, పంచాయతిసమితి, జిల్లా పరిషత్, శాసనసభ, లోక్‌సభ స్థాయిలలో ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులు ప్రజల తరఫున పరిపాలన చేసే మరల ఎన్నికలలో వారి విశ్వాసం సంపాదించుకోటానికి కృషి చేస్తారని, ఆశిస్తున్నానన్నారు.

భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించటం కేవలం ఒక్క భారతదేశ వికాసానికి మాత్రమే కాదని, పీడిత జాతుల, యింకా దాస్యంలోమన్న అనేక యితర దేశాల స్వాతంత్ర్యంకోసమేనని గాంధిజీ స్పష్టంచేసి ఉన్నాడని, అలాగే యీనాడు ఆసేక ఆఫ్రికా, ఆసియా దేశాలు స్వాతంత్ర్యం సంపాదించుకొని సామ్రాజ్యవాదాన్ని అంత మొందించాయని, అందువల్ల భారతదేశంతోపాటు, ప్రపంచ రూపమే మారిపోతున్నదని, ఎక్కడ చూచినా మారిన చైతన్యం, నూతన దృక్పథం కనిపిస్తున్నదని అందువల్ల కాంగ్రెస్ కార్యకర్త లందరు యిప్పటినుండే తీవ్రంగా కృషిచేసి, రెండు సంవత్సరాలలో వచ్చే ఎన్నికలలో మరల కాంగ్రెసును గెలిపించవలసిన బాధ్యత కాంగ్రెసు కార్యకర్తలమీద కలదన్నారు. శ్రీ రాయని రాములు వందన సమర్పణ చేశారు.

రాజధాని వార్తలు

విస్తృత పత్రికల వివారణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. ఆర్. దివాకర్, ఆ సంఘంలోని ఇతర సభ్యులు ఈ 7, 8, 9 తేదీలలో హైదరాబాదులో ఉంటారు. వారు, వార్తా పత్రికల తత్సంబంధమైన ఇతర సంస్థల సంపాదకులు, ప్రచురణ కర్తలు మాజీవాణిగా ఇచ్చే సాక్ష్యం నమోదు చేసుకుంటారు.

* * *

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి, ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం తాలూకు కార్యక్రమాల సలహా సంఘం సభ్యుడుగా నియుక్తులయ్యారు వారు ఈపదవిలో రెండు సంవత్సరాలపాటు ఉంటారు. మదనపల్లికి చెందిన శ్రీమతి టి ఎస్ అన్నపూర్ణారెడ్డి, ఆకాశవాణి విజయవాడ కేంద్రం తాలూకు కార్యక్రమాల సలహా సంఘం సభ్యురాలుగా నియమితు లయ్యారు ఆమె కూడా ఈపదవిలో రెండు సంవత్సరాలపాటుఉంటారు

* * *

గురునానక్ అండ్ అప్పారావు ((ప్రైవేట్) లిమిటెడ్, సోడా సాల్ట్స్ ((ప్రైవేట్) లిమిటెడ్, దద్‌జనపార సాల్ట్ కంపెనీ, పి కె. రాక్ సాల్ట్ ఫ్యాక్టరీ (సోడా)ల నిర్వాహకులకు, కార్మికులకు మధ్య వచ్చిన పారిశ్రామిక వివాదాలను ప్రభుత్వం, హైదరాబాద్‌లోని కార్మిక న్యాయస్థానానికి నివేదించింది

* * *

భారత కార్మిక సంఘాల చట్టం క్రింద ఈ దిగువ సంఘాలు నమోదు అయ్యాయి జడ్చర్ల సూనా, బియ్యం మిల్లు కార్మికుల సంఘం (మహబూబ్ నగరంజిల్లా) ఈ సంఘానికి శ్రీ ఆర్. కోటేశ్వరరావు అధ్యక్షుడుగాను, శ్రీపత్తయ్య కార్యదర్శిగాను వ్యవహరిస్తున్నారు.

* * *

అఫ్జల్‌గంజి (హైదరాబాదు) లోని గురుద్వారా శ్రీ గురుసింగ్ సభకు గతనెల 30 వ తేదీన సర్దార్ రవిందర్‌సింగ్ అధ్యక్షుడుగాను, సర్దార్ సుందర్‌సింగ్ ఉపాధ్యక్షుడుగాను, సర్దార్ సజ్జన్‌సింగ్ కార్యదర్శిగాను, సర్దార్ మంగళ్ సింగ్ కోశాధికారిగాను, సర్దార్ ప్యారా సింగ్ మేనేజర్‌గాను ఎన్నికయ్యారు మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

* * *

గవర్నర్‌భార్య శ్రీమతి పద్మమ్మ తాను పిల్లే గతనెల 31 వ తేదీన కరీంనగర్ మహిళల క్లబ్ సభ్యుల సమక్షంలో మాట్లాడుతూ, దేశంలో అభివృద్ధి పథకాలను విజయవంతంగా అమలుచేయడానికి స్త్రీలు ముందుకు రావలసిన ఆవశ్యకతను వివరించారు. స్వాతంత్ర్య సమరంలో పురుషులు తమ ప్రాణాలను బలిపెట్టారనీ, ఇప్పుడు స్త్రీలు ముందుకువచ్చి, అభివృద్ధి పథకాల అమలులో ప్రభుత్వానికి తోడ్పడాలనీ సూచించారు.

* * *

క్లబ్‌లో సంగీత, నాట్యశిక్షణ వసతులు కల్పించవలసిందిగా, క్లబ్ అధ్యక్షురాలికి గవర్నర్ పతి సలహా ఇచ్చారు.

* * *

రాజమండ్రిలో ఈ 20 వ తేదీనుంచి ఒక నెల రోజులపాటు పారిశ్రామిక ప్రదర్శనను నిర్వహించాలని హైదరాబాదు ఎగ్జిబిషన్ సొసైటీ నిర్ణయించుకున్నది.

ఇందుకు తగు ఏర్పాట్లు చేయించేందుకు సొసైటీ ఉపాధ్యక్షుడు శ్రీ శంకర్‌జీ, తదితరులు ఇటీవల రాజమండ్రి వెళ్లివచ్చారు

* * *

పశ్చిమ గోదావరి జిల్లా సహకార మార్కెటింగ్ సమాఖ్యకు శ్రీయుతులు జె లక్ష్మయ్య నాయుడు, వి.వి. పార్థసారథి, ఎన్ విశ్వనాథరాజు, ఎం. ఎస్. రావు, ఎం. కృష్ణారావు, కె సూర్యనారాయణ, డి.ఎస్. నారాయణ డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.

* * *

బెల్లం నిల్వ చేసేందుకు ఉపయోగించే నిమిత్తం ఒక ఎయిర్ కన్డిషన్డ్ యంత్రాన్ని నెలకొల్పవలసిందని తాడేపల్లి గూడెం కేంద్ర గిడ్డంగి సలహా సంఘం కేంద్ర గిడ్డంగుల నిర్మాణ సంస్థను కోరింది.

* * *

ఇంతకు మునుపు బషీర్‌బాగ్ (హైదరాబాదు—29) లో ఉన్న ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణాల శాఖ కార్యాలయాన్ని ఈ 1 వ తేదీన బర్కత్ పూరా (హైదరాబాదు—27)లో గల "స్వర్ణ విలాస్"కు మార్చారు.

* * *

హైదరాబాద్ నగరంలోని సెర్ట్ మ్యూజియంను 1964 డిసెంబరు మాసంలో 35,199 మంది దర్శించారు. కుటుంబ నియంత్రణం, ఆరోగ్యం విషయాలపై 87 ప్రసంగాలు ఏర్పాటు చేయబడ్డాయి. మలేరియా నిర్మూలనం, మశూచి నిర్మూలనం, కుటుంబ నియంత్రణం కార్యక్రమాలకు సంబంధించి, 80 సామూహిక చర్చలు నిర్వహించటం జరిగింది.

* * *

ప్రతాప్ గిర్‌జీ కోటీలో ఈ 13, 14 తేదీలలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ దుకాణాల సిబ్బంది ప్రత్యేక మహాసభకు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రారంభోత్సవం జరుపుతారు. ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు మహాసభకు అధ్యక్షత వహిస్తారు.

కోసిగిన్ పెకింగ్ పర్యటనావకాశాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:

ఉత్తర వియత్నామ్ రాజధానిన గరమైన హానోయ్‌కి వెడుతూ మార్గంలోని పెకింగ్‌ను కూడా సోవియెట్ ప్రధాని కోసిగిన్ సందర్శించే అవకాశాలు బాగా హెచ్చినట్టు విశ్వసనీయ దౌత్య వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఉత్తర వియత్నామ్ వెళ్లే సందర్భంలో సోవియెట్ ప్రధాని న్యూఢిల్లీ వచ్చే అవకాశం బొత్తిగా లేదని కూడా ఆ వర్గాలవారు భావిస్తున్నారు. దానికి వారు రెండు హేతువులను పేర్కొంటున్నారు.

కమ్యూనిస్టు రాజ్యాల సమైక్య సాధన, ప్రత్యేకించి ఉత్తర వియత్నామ్ అధ్యక్షుడు హోచిమిన్‌తో మైత్రిని పెంపొందించుకోవడం సోవియెట్ ప్రధాని పర్యటనకు ప్రదానాశయం ఆ లక్ష్యాల సాధనకు వారు ఢిల్లీ వచ్చినందువల్ల కలిగే ఫలితమేమీ ఉండబోదు.

అధికారికంగా పర్యటన జరిపే నిమిత్తం రావలసిందని సోవియెట్ ప్రభుత్వ నాయకుని భారత ప్రభుత్వం ఆహ్వానించింది. అందుచేత తగినంత వ్యవధి చూపుకొని ఆయన మరొక సమయంలో రావలసి ఉంటుంది.

హానోయ్‌నుండి స్వదేశానికి తిరిగి వెళ్లే సందర్భంలో కోసిగిన్ ఢిల్లీలో కొంతకాలం గడపగలిగితే భారత అధికార వర్గాల వారికి హార్దదాయకమే కాగలదు.

ప్రధాని కోసిగిన్ వెంట వస్తున్న సోవియట్ ప్రతి ధి వర్గంలో ఇద్దరు సైనికులు కూడా ఉన్నందున ఉత్తర వియత్నామ్‌కు రష్యా ఆయుధ సహాయం అధికం కాగల అవకాశ మున్నట్టు దౌత్యవర్గాలవారు పేర్కొంటున్నారు. (నాఫెన్)

వ్యవసాయ పథకాలు

ఆర్థిక నిపుణులచే శ్వేత పత్రం పరిశీలన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—బడ్జెట్ సమావేశంలో పార్లమెంటుకు సమర్పించనున్న వ్యవసాయరంగంపై ముసాయిదా శ్వేతపత్రాన్ని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖకు అనుబంధించిన ఆర్థిక శాస్త్రవేత్తల సంఘం నేడు పరిశీలించింది.

కేంద్రఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈ సభకు అధ్యక్షత వహిస్తూ వ్యవసాయ రంగంలో తాము ఏ మార్గాన్ని అవలంబించేదీ, ఏ విధానాలను అనుసరించేది ఈ శ్వేత పత్రం సూచించగలదన్నారు.

వార్షిక ప్రణాళికలో వ్యవసాయోత్పత్తి జాబితాను ఈ శ్వేత పత్రం సూచించగలదని, వ్యవసాయ రంగంలో పురోగతిని కూడా వివరించగలదని ఆయన చెప్పారు.

లక్నోలోని భవనం పి. ఎస్. పి. వశం

లక్నో, ఫిబ్రవరి 4: ప్రజా సోషలిస్టు పార్టీ గత జూన్ నెలలో సోషలిస్టు పార్టీతో విలీనం కావడానికి ముందు పి. ఎస్. పి. రాష్ట్ర శాఖ ప్రధాన కార్యాలయం వున్న భవనం నిన్న తిరిగి ప్రజా సోషలిస్టు పార్టీ వశమైనది.

గత జూన్‌లో రెండు రాజకీయ పక్షాల విలీనం తర్వాత ఈ భవనంలో సంయుక్త సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యాలయం ఉండేది. అయితే విలీనాన్ని రద్దు చేయడంతో ఆ భవనం 'మాదంటే మాదని' పి. ఎస్. పి, ఎస్. ఎస్. పిలు వాదించాయి.

గత రెండు రోజులలో ఉభయ వర్గాల కార్యకర్తల మధ్య కొట్లాట కూడా జరిగింది. ఈ సందర్భంలో పోలీసులు 14 మంది సంయుక్త

సెలెక్ట్ (మద్రాసు)
రోజూ 2-45, 6-15, & 9-45 గం॥
(ఒక థియేటరు మాత్రమే)
బిట్‌ఫుల్, నర్గీస్,
మనోజ్ కుమార్ నటించిన

ఎన్. యు. సన్నిస్
"బాబుల్" (హిందీ)
పిల్లలకు, పెద్దలకు మధురమైన సంగీతాన్ని అందించే చిత్రం (కొత్త ప్రింటు)
సంగీతం. నౌషాద్

ఆదివారం (7-2-65) ఉ॥ 10 గం॥కు
ఎన్. టి. రామారావు, జమున నటించిన
"ఇద్దరు పెళ్ళాలు" (తెలుగు)

భారత బెల్జియం దేశాలమధ్య ఒప్పందం

అయిత్తి శాంతియుత ప్రయోజనాలపై

బొంబాయి, ఫిబ్రవరి 3: శాంతియుత ప్రయోజనాలను ఆశించి పరిశ్రమలు పెట్టి భారత బెల్జియం దేశాల మధ్య ఒక ఒప్పందానికి కుదిరిందని ఆయుశాఖ శాఖ ప్రకటించింది.

శాంతియుత ప్రయోజనాలకై అణు సమాచారాన్ని సరస్సరం మార్చుకోవటానికి ఈ ఒప్పందానికి వలన వీలు కలుగుతుంది.

ఒక దేశం శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లను మరో దేశానికి పరిశోధనలకై ఇచ్చుమూలంగా పంపటానికి వీలవుతుంది. ఒక దేశంనుండి మరో దేశానికి వెళ్లిన శాస్త్రజ్ఞులకు, ఇంజనీర్లకు అతిథి దేశంలో ధన సహాయంతోసహా అన్ని సౌకర్యాలు సమకూర్చబడతాయి.



విద్యారాజ్యసమితి సంఘాల తాలూకు ప్రపంచ మాస్కో సమావేశ సభ్యులు జనవరి 27 న న్యూఢిల్లీలో భారత ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకున్నారు

భారత్‌లో విదేశీ ప్రయివేటు పెట్టుబడులకు విశేషావకాశం

అమెరికన్ వాణిజ్య ప్రతినిధి వర్గానికి శ్రీ కృష్ణమాచారి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3—

భారత్‌లో విదేశీ ప్రయివేటు పెట్టుబడులకు విశేషావకాశాలు కలవని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడిక్కడ అమెరికన్ వాణిజ్య ప్రతినిధి వర్గానికి తెలియజేశారు.

ఈ ప్రతినిధి వర్గం అడిగిన ప్రశ్నలకు శ్రీ కృష్ణమాచారి సమాధానమిస్తూ భారత్‌లో మార్కెట్ విస్తృతమవుతున్నందున విదేశ పెట్టుబడి రేటు కూడా త్వరితంగా పెరుగుతున్నదని చెప్పారు.

భారత్‌లో అమెరికన్ పెట్టుబడులు స్థిరంగా పెరుగుతున్నవని ఆయన అన్నారు.

1961 లో భారత్‌లో విదేశీ పెట్టుబడుల మొత్తం 681 కోట్ల రూపాయలు కాగా వాటిలో బ్రిటన్ వాటా 447 కోట్ల రూపాయలు.

ప్రతిసారీ విదేశీ పెట్టుబడి పెరుగుతున్నదని 1962 లో విదేశీ పెట్టుబడి 22 కోట్ల రూపాయలుంచి 1963లో 34 కోట్ల రూపాయలకు పెరిగిందని శ్రీ టి. టి. కె. చెప్పారు.

భారతలో పరిశ్రమల స్థాపనలో ఉత్సాహంగల కొత్త వర్గం వారు పైకి వస్తున్నారని, ఈ వర్గం వారిని, విదేశీ పెట్టుబడిదారులను జోడించాలన్నది ప్రభుత్వం ఉద్దేశ్యమని ఆయన అన్నారు.

సంయుక్త భాగస్వామ్యంతో స్థాపించే పరిశ్రమలలో సాధారణంగా భారతీయులకు ఎక్కువ భాగం ఉండాలని ప్రభుత్వం కోరుతున్నదని ఆయన తెలిపారు.

విదేశీ పెట్టుబడి దారులకు అనుమతి పత్రాలు ఇవ్వడంద్వారాను, కొత్త పరిశ్రమలనెల కొల్పే చిన్న పారిశ్రామికులకు ప్రోత్సాహం కల్పనకు ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని గురించి కూడా ఆయన వెల్లడించారు.

ప్రభుత్వ ప్రయివేటు రంగాలకు వివిధ పరిశ్రమలు కేటాయించిన పారిశ్రామిక విధాన తీర్మానాన్ని గురించి కూడా ఆయన వివరించారు.

1957 లో తన అమెరికా పర్యటన గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావిస్తూ అది చాల ప్రాముఖ్యం గలదని, భారత్‌కు సహాయంలో నూతన శకానికి ది నాంది అని పలికారు.

పి. ఎల్. 480 ఒప్పందంతోపాటు భారత్ ఇంతవరకు అమెరికానుంచి 200 కోట్ల డాలర్లు సహాయం పొందినదని ఆయనచెప్పారు.

జపాన్ ప్రతినిధి వరం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: నాల్గవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమై నప్పటినుండి భారత దేశంలో విదేశీ ప్రయివేటు పెట్టుబడులకు మంచి అవకాశాలు ఏర్పడుతాయి. కొద్ది రోజులపాటు భారత దేశంలో పర్యటిస్తున్న జపాను ఆర్థిక ప్రతినిధి వర్గంతో భారత పెట్టుబడి మండలి ప్రధానాధికారి శ్రీ ఆర్. వి. సుబ్రహ్మణ్యం ఈ విషయం తెలియజేశారు.

జపాను ఆర్థిక ప్రతినిధి వర్గం భారత దేశంలో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి కనబరచగా శ్రీ సుబ్రహ్మణ్యం వారికి ఇక్కడి అవకాశాలను వివరించారు.

ప్రముఖ వ్యాపారస్థులు, అధికారులు ఉన్న ఈ ప్రతినిధి వర్గం ఈ పాయంత్రం కలకత్తా వెళ్లి అక్కడినుండి స్వదేశం చేరుకొంటారు.

రిజిష్టరు చిత్రకూటకొండమూలిక
15-2-65 పూర్ణిమరాదు పాలపాయనం (క్షీరంతో) తినికుంటేడబ్బనం, లొమ్ముపడిశం. దగ్గు, పూపిరాడకపోవటం మొదలైన దినివారణ మగును. బాబుల ఒంగీ పుల్ గాయండి.
Manager, Shri Mahatma Nagababa, Ayurvedashram, P.O. Chitrakot, U.P.

అజీర్ణము వల్ల ఎందుకు బాధ పడతారు?

హ్యూలెట్స్ మిక్స్చర్ వాడి త్వరగా నివారణను పొందండి

ఎడతెరిపిలేని వని మరియు చింత జీర్ణశక్తిని కెడగొట్టి ఆకలిని పోగొట్టి మందకొడితనాన్ని కలిగిస్తాయి. హ్యూలెట్స్ మిక్స్చర్ అతిత్వరగా చిన్న విపాకజను కలిగించును. కడుపులో ఇది రక్షణ పూతగా ఏర్పడుతుంది. బాధ కలిగించే ఆమ్ల రసమును నరిపివరి తిన్న ఆహారము జీర్ణించుటకు దవకరించును. హ్యూలెట్స్ మిక్స్చర్ చంటిపిల్లల జీర్ణాశయ రోగములకు కూడా మంచిది. విరేచనములకు నల్లమందు కలిపిన హ్యూలెట్స్ మిక్స్చర్‌ను వాడండి.

హ్యూలెట్స్ మిక్స్చర్ జీర్ణశక్తికి ఉపకరించును

C. J. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
86/A నయా గంజ్ న్యూఢిల్లీ, ఇండియా

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
(స్థాపితం. 1908) హెడ్ ఆఫీసు: బరోడా

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లి॥ వారు
తమ క్రొత్త బ్రాంచిని
159, మౌంట్ రోడ్
మద్రాస్-2
నందు, సోమవారం, 8 ఫిబ్రవరి 1965 న
ప్రారంభించుచున్నామని
ప్రతిబింబ నంతనిస్తున్నారు
ఎస్. ఎమ్. ఛోక్సి
మేనేజింగ్ డైరెక్టర్

భారత్‌లో వామపక్ష వర్గాల పెనిబంధాలు

సోవియెట్ పత్రిక పావా ఆరోపణ

మాస్కో, ఫిబ్రవరి 3—పెక్కు పెట్టుబడిదారీ దేశాలలో కమ్యూనిస్టులను "వామపక్ష వర్గాలను" నిర్బంధ విధానాలకు గురిచేస్తున్నారని విమర్శిస్తూ సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా ప్రకటించిన సంపాదకీయ వ్యాసంలో భారతదేశ ప్రస్తావన ఉన్నది.

భారత దేశంలో అతివాదుల అరెస్టులను "అభివృద్ధి నిరోధక శక్తుల ఒత్తిడివల్ల" గైకొన్న నిర్బంధ చర్యలుగా సోవియెట్ పత్రిక మాటిగా విమర్శించడానికిదే ప్రథమం.

"ప్రజా సౌభ్యానికై అపార ధైర్యంతో పోరాడుతున్నయోధులు" అనే శీర్షికతో ప్రచురితమైన ఈసంపాదకీయం, అమెరికా ప్రభుత్వం కమ్యూనిస్టుల అణచివేతకై ఇటీవల గైకొన్న చర్యలను నిశితంగా విమర్శించింది.

"'పెట్టుబడిదారీ దేశాలలో" కమ్యూనిస్టు అణచివేతను ఖండించే ఈ వ్యాసంలో భారత దేశాన్ని ప్రస్తావించి అతివాదవర్గంపై గైకొన్న చర్యలను మాత్రమే పేర్కొనడం జరిగినదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రస్తావ కాని నిర్బంధాలకు గురి అయిన వామపక్ష వర్గాలను కమ్యూనిస్టులుగా పేర్కొనడం కాని జరగలేదని కూడా పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఎన్నో సంవత్సరాలుగా కమ్యూనిస్టుపార్టీ బహిరంగంగా కార్యకలాపాలు నిర్వహించే అవకాశమే లేని స్థితిలో ఉన్న ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రస్తావనే ఈ వ్యాసంలో లేకపోవడం గమనార్హం.

సూర్యగోళ పరిశోధనకు అమెరికా రాకెట్

వాషింగ్టన్, ఫిబ్రవరి 3 : రోదసినుంచి సూర్యగోళాన్ని గురించి పరిశోధనలు జరిపే నిమిత్తం తగు పరికరాలతో నింపిన రాకెట్‌ను అమెరికా నేడు ప్రయోగించింది.

ప్రాథమిక విద్యను శీఘ్రంగా బేసిక్ విధానంలోకి మార్చాలి

జాతీయ బోర్డు సిఫారసు: బేసిక్ విద్యను విడనాడరాదని కేంద్ర విద్యామంత్రి భావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3—

దేశవ్యాప్తంగా ప్రాథమిక విద్యను సాధ్యమైనంత త్వరలో బేసిక్ విద్యావిధానంలోనికి మార్చాలనీ, ప్రస్తుతం వున్న బేసిక్ పాఠశాలలలో ఉన్నత ప్రమాణాల స్థాపనకు వీలుగా వాటిని అభివృద్ధిపరచాలనీ కేంద్రాన్ని కోరుతూ నేడిక్కడి సమావేశమైన బేసిక్ విద్యకు సంబంధించిన జాతీయ బోర్డు తీర్మానించింది. ఈ సమావేశానికి కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా అధ్యక్షత వహించారు.

తాము ఇక ప్రత్యేక బోర్డుగా వ్యవహరించనవసరం లేదని నిశ్చయిస్తూ, బేసిక్ విద్యా వ్యాప్తిని కేంద్రవిద్యా సలహా సంఘం సదా కని పెట్టి చూస్తూ ఉండాలని, అవసరమయితే బేసిక్ విద్యా నిపుణులను కొంతమందిని కేంద్ర సలహా సంఘానికి చెందిన స్థాయీ సంఘంలో చేర్చాలనీ కోరారు.

ఆయా ప్రాంతీయ పరిస్థితులకు అనువైన వృత్తి విద్యలను ప్రస్తుత ప్రాథమిక పాఠశాలలలో ప్రవేశ పెట్టాలని సిఫారసు చేశారు.

సెకండరీదశలో పోస్ట్—బేసిక్ పాఠశాలను నెలకొల్పాలని, బ్రమణం వున్న పాఠశాలలను పటిష్టం చేయాలని, సెకండరీ పాఠశాలలన్నిటిలోనూ ఉత్పత్తి కేంద్రాలను, ఇతర కార్యక్రమాలను నిర్వహించడానికి తగిన నిధులను కేటాయించి ప్రాథమిక బేసిక్ విద్యా రంగం కొనసాగేట్లు చూడాలని మరో సూచన చేశారు.

వీరింకా ఈ క్రింది తీర్మానాలు చేశారు అధ్యాపక శిక్షణ సంస్థలను తగినంతగానీర్పాటు చేయాలి. నమూనా బేసిక్ పాఠశాలల సిలబస్‌ను పునర్వ్యవస్థీకరించాలి. బేసిక్ విద్య లక్ష్య సాధనకు వీలుగా కేంద్ర, రాష్ట్రాలలోని విద్యాశాఖలను తీర్చి దిద్దాలి.

మన విద్యలో బేసిక్ విద్య ఒక భాగం కావాలని ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ చాగ్లా అన్నారు.

బేసిక్ విద్యా విధానాన్ని విడనాడాలన్న విమర్శను గర్హిస్తూ, దీనిని కృతనిశ్చయంతో అమలు చేయాలన్నారు.

——o:o——

విల్సన్ అమెరికా పర్యటన వాయిదా

లండన్, ఫిబ్రవరి 3 : బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్ తమ అమెరికా ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నట్లు అధికార ప్రకటన వెలువడింది. ఆయన ఈనెల 9 నుంచి 12 వ తేదీవరకు అమెరికాలో పర్యటించాలని ఇదివరలో నిర్ణయించుకున్నారు.

సోవియట్ సహకార దశమ వార్షికోత్సవాలు

దేశంలో పలుచోట్ల ప్రారంభం

బొంబాయి, ఫిబ్రవరి 23

భారత సోవియట్ దేశాల ఆర్థిక సహకార దశమ వార్షికోత్సవాలు దేశంలో పలుచోట్ల జరిగినాయి.

ఒక సోవియట్ భూగర్భ శాస్త్రజ్ఞుడు, భారతీయ పారిశ్రామికుడు కలసి ఒక శిలా విగ్రహావిష్కరణ చేయటం అంకలేశ్వర్‌లో మంగళవారంనాడు జరిగిన ఈ ఉత్సవాలలో ప్రధాన ఘట్టం.

గుజరాత్‌లో ఉన్న అంకలేశ్వర్ నూనె గనులు, సోవియట్ దేశ సహకారంతో భారత దేశంలో మొట్టమొదటి సారిగా కనుగొన్నారు.

మొదట అనుకొన్నట్లు ఈ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించవలసిఉన్న "ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్" జనరల్ మేనేజరు శ్రీ ఎల్. టి. మిడ్డానీ ప్రసంగిస్తూ ఈ రంగంలో పాలుపడిన ఒక సోవియట్ నిపుణుడూ, భారత పారిశ్రామికుడూ ఆవిష్కరణోత్సవం జరుపటం ఎంతో సముచితమని అన్నారు.

సబర్మతీలోని 'కొయాలీ' నూనెశుద్ధి కర్మాగారంలో గూడ ఇటువంటి ఉత్సవాలే జరిగినాయి. ఆ సందర్భంలో బొంబాయిలోని సోవియట్ రాయబార ఉద్యోగి శ్రీ ఐ. బోవీ హిందీలో ప్రసంగించారు.

సోవియట్ సహకార దశమవార్షిక సందర్భంలో భిలాయ్ నగరంలో ఒక ఉత్సవాన్ని కేంద్ర ఉక్కు గనులశాఖ మంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభించారు. ఇదివరకు భిలాయ్ చీఫ్ ఇంజనీరుగా పని చేసిన ఇప్పటి సోవియట్ డిప్యూటీ ప్రధాని శ్రీవి. ఇ. డైనుత్స్‌కూడ ఈఉత్సవంలో పాల్గొన్నారు.

బస్సు ప్రమాదంలో 20 మంది మృతి

మెక్సికోసిటీ, ఫిబ్రవరి 3 : ఇక్కడకు ఉత్తరంగా 200 మైళ్లదూరంలో వున్న పాన్—అమెరికన్ జాతీయ రహదారిలో ఒక బస్సు తిరగబడిపోయి వంద అడుగుల ఎత్తు నుంచి ప్రక్కనున్న లోయలో పడిపోగా, 20 మంది మరణించారని, 40 మంది గాయపడ్డారని ఇక్కడకు వార్త చేరింది.

"హిందీకి వ్యతిరేకంగా ఆందోళన అనవసరం"

కరీ నగర్ కళాశాల సభలో గవర్నరు శ్రీ తానుపిళ్లై విజ్ఞప్తి

కరీంనగర్, ఫిబ్రవరి 4 :

గవర్నరు శ్రీ పట్టం తానుపిళ్ళై స్థానిక కళాశాల ఉపాధ్యాయుల, విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ హిందీ వినియోగంతోపాటు దేశంలోని ప్రధానభాషా లన్నింటి అభివృద్ధికి కృషి జరగగలదని భారత ప్రభుత్వం వాగ్దానం చేసిన తర్వాత అధికారభాషా వివాదాన్ని గురించి ఆందోళన అనవసరమని విజ్ఞప్తి చేశారు.

భవిష్యత్తులో జాతి రూపురేఖలను తీర్చి దిద్దడానికి అనువుగా విద్యార్థులు ఇప్పటి నుంచి బాధ్యతాయుత ప్రవర్తనకు అలవాటు పడాలని కూడా శ్రీ రాజేశ్వర ఆర్ట్స్—సైన్సుకళాశాల ఉత్సవాలలో ప్రసంగిస్తూ గవర్నరు చెప్పారు. విద్యార్థులు నిర్వహించవలసిన బాధ్యతలకు తగినట్టుగానే పెక్కు అవకాశాలు కూడా నేడు దేశంలో కలవన్నారు.

బాలికలకు కళాశాల స్థాయివరకు విద్య అవసరమని చెబుతూ ఎస్. ఆర్. ఆర్. కళాశాల క్రమశిక్షణకు, ఉత్తమ ప్రమాణాలకు పేరొందడాన్ని ప్రశంసించారు. ఈ పేరును శాశ్వతంగా నిలబెట్టుకొనాలని కోరారు. వీరి విద్యార్థుల కోసం కళాశాల వారు ఆరంభించిన పాఠ్య గ్రంథాల గ్రంథాలయం పథకాన్ని గవర్నరు ప్రశంసించారు.

విద్యార్థి సంఘంవారు ప్రదర్శించిన నెహ్రూ స్మారక సంచికను గవర్నరు సతీమణి శ్రీమతి పద్మమ్మ తానుపిళ్ళై ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ చలపతిరావుగారు నివేదికను సమర్పించారు.

హుజూరాబాద్ తాలూకాలోని కమలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి గవర్నరు ప్రారంభోత్సవం చేశారు. గ్రామీణులకు ఈ కేంద్రం ద్వారా వైద్యసేవ చేయాలని కోరారు. రైతులు ఉత్సాహంతో ఆధునిక పద్ధతులతో పంటలు పండించాలని విజ్ఞప్తి చేశారు. పంచాయితీ ప్రతినిధులు దీక్షతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

హుజూరాబాద్ సమితి అధ్యక్షులు శ్రీ పి. జనార్దనరెడ్డిగారు గవర్నరుకు స్వాగత పత్రం సమర్పించారు. కమలాపురం పంచాయితీ అధ్యక్షులు శ్రీ రఘురామయ్య అభినందనాలు చెప్పారు.

గవర్నరు శ్రీ తానుపిళ్ళై తన సతీమణితో కలసి ఇక్కడ ఉన్న జగ్గు గనుల ప్రాంతాన్ని రామగుండం ధర్మల్ పవర్‌హౌస్‌ను సందర్శించారు. హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లడానికి ముందు కరీంనగర్‌లో జిల్లా అధికారులను కలుసుకున్నారు.

కరీంనగర్ జిల్లా సమితి అధ్యక్షులు శ్రీ వె. చొక్కారావుగారు గవర్నరును కలుసుకున్నారు.

Krishi Proudly Announces
మరనాగల్ల యూనిట్
ప్రథమ జట్టు విడుదల కార్యక్రమము
నేడే సాయంత్రము 4 గంటలకు
భారత ఆహార శాఖా మంత్రి
శ్రీ సి. సుబ్రహ్మణ్యం జరిపెదరు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ కే. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహింతురు.



IN COLLABORATION WITH 'AKITU' JAPAN
KRISHI ENGINES (P) LTD.,
SANATNAGAR, HYDERABAD-18

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3.
Editor. S. Sambhu Prasad. Phone; Vijayawada 72 Madras: 29766, 29767 & 21747 Hyderabad; 42703